

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# సీఎం చంద్రబాబుకు స్వాగతం
## పలికిన ఎంపీ వేమిరెడ్డి

**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త – వైద్యం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి స్వాగతం పలికారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీ లోని ఇందిరా గాంధీ విమానాశ్రయానికి చేరుకోగా.

- నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎంపీని సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు.



## కావలి అభివృద్ధిపై సిఎంను కలిసిన ఎమ్మెల్యే

**కావలి, జనవరి 7 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంల పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధజంచి అమరావతి సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని బుధవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారడెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరర్భంగా పట్టణం, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలను ముఖ్యమంత్రి దృషిటకి తీసుకెళ్ళడం జరగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలోని కలుగోలమ్మ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని తొలగించి ప్రజలకు అనుకూలంగా అండర్‌పాస్ నిర్మించాలని కోరడం జరిగిందన్నారు. ఈ ఫ్లైఓవర్ వల్ల కలిగే సమస్యలు వివరించి అండర్‌పాస్ నిర్మాణమే పట్టణ అభివృద్ధికి, ప్రజల భద్రతకు అనూకూలమని స్పష్టం చేయడం జరిగిందన్నారు. పట్టణంలో పురాతన చరిత్ర కలిగిన కలుగోలశాంభవి అమ్మవారి దేవస్థానం పూర్వవైభవం దక్కేలా చేయాలని సిఎంకు విజ్ఞప్తి చేశామన్నారు. ఇంకా ఇరిగేషన్‌కు సంబందించిన పలు పనులు, రోడ్లు, రైఉతల అవసరాలు గురించి విస్తృతంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నియోజకవర్గంలో పనితీరును ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. కావలి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. సిఎంకు కావలి నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.



## కండలేరులో 61.350 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, జనవరి 7, ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 61.290 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. సోమశిల, కండలేరు వరద కాలువ ద్వారా 1950 క్యూసెక్కుల నీరు జళాశయంలోకి వస్తుండగా జళాశయం నుండి హైలెవల్ కెనాల్ ద్వారా 100 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 200 క్యూసెక్యులు, కండలేరు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 1000 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1350 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు

# జిల్లా లో ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణ ఏర్పాటుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల**
**ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటు పై తొలి సమీక్షా సమావేశం**





**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 7, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట లేబురు బిట్ 2 నుండి ప్రారంభమై రాజు పాలెం జంక్షన్ వరకు సుమారు 83.64 కి.మీ. మేర నిర్మించ తలపట్టిన ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణంలో నేషనల్ హై వేస్(జాతీయ రహదారులు), ట్రాఫిక్ పోలిస్, రోడ్లు భవనాలు, ఇరిగేషన్ సంబంధిత శాఖలు సమన్వయంతో కూలకుషంగా చర్చించుకొని ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

- భుదవారం స్థానిక కలెక్టరేట్ ప్రాంగణములోని తిక్కన భవనములో ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటుపై తగు సూచనలు, సలహాలు కై ప్రాథమిక తొలి సమీక్షా సమావేశం నిర్వహించారు.

**జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల మాట్లాడుతూ**

నలుగు నియోజిక వర్గాలులో కోవూరు నియోజిక వర్గములో 41.44 కి.మీం సర్వేపల్లి నియోజిక వర్గములో 20.94 కి.మీ., నెల్లూరు రూరల్ నియోజిక వర్గములో 19.64 కి.మీ., మరియు ఆత్మకూరు నియోజికవర్గములో 1.02 కి.మీ వెరసి 83.64 కి.మీ మేర సుమారు 1930 కోట్ల రూపాయలతో ప్రతిపాదించడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులు, భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ నియంత్రణ, వంటి అంశములపై సంబంధిత శాఖల వారు ఒకరి కొకరు చర్చించి తుది నివేదిక రూపొం దించాలన్నారు. అదే విధముగా 2023 సంవత్స రములో ప్రతిపాదన ఉన్నదని నాటికి నేటికి మార్పులు ఉంటాయని, వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సంబందిత వారితో చర్చించాలన్నారు. నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధుల తో వివరముగా చర్చించాలన్నారు. సమగ్ర నివేదిక అనంతరం అవసరమైన నిదులకై ప్రభుత్వాలకు నివేదించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంం ్నారు. నెల్లూరు అర్బన్ డవలప్ మెంట్ అథారిటి చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్ ఏర్పాటులో పార్లమెంట్, రాజ్యసభ, శాసన సభ్యుల సహకారం తో ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇది ఒక మంచి పరిణామమని తెలిపారు. సేకాన్ (SECON) సంస్థ మరొక సారి క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేక రూపొందించాలన్నారు. సేకాన్ (SECON) సంస్థ వారునియోజిక వర్గ శాసన సభ్యులు, మండల రెవిన్యూ అధికారులతో సమీక్షించుకోవాలని సూచించారు. ఓ. ఆర్.ఆర్ నిడివి తగ్గించే విధంగా చూడాలని అన్నారు.

**కోవూరు నియోజిక వర్గ శాసనసభ్యులు ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ**

ఓ.ఆర్.ఆర్ ఏర్పాటులో సుమారు 50 శాతం మేర అనగా 41.44 కి.మీ. మేర కోవూరు నియోజిక వర్గం లోని అయిదు మండలాల ద్వారా పోతున్నద న్నారు. ఓ.ఆర్.ఆర్ ఏర్పాటు పై ఎటువంటి సమచారం లేదన్నారు. మరలా క్షేత్ర స్థాయిలో పరిశీలన జరగిన నివేదిక ఉండాలన్నారు. ఇండ్లు, భూములు ఇచ్చిన వారికి చెల్లించే పరిహారం విషయ ములో సరైనవిధంగా చర్యలు తీసుకోవాలి సూచించారు.

**నగర ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ మాట్లాడుతూ**

భూములు ఇచ్చిన వారికి, ఇల్లు కోల్పోయిన వారికి ప్రతిపాదిత నష్ట పరిహారం విషయమై మరొక సారి సంబంధిత రెవిన్యూ శాఖ వారితో సమగ్రంగా చర్చించి నిర్ణయించాలన్నారు. తప్పనిసరిగా మరొక సారి క్షేత్ర స్థయిలో రీ సర్వే నిర్వహించాలన్నారు. ఓ.ఆర్.ఆర్ ఏర్పాటుకు అవసరమయ్యే సుమారు 2,000 కోట్ల రూపాయల విషయములో ఒకనిర్ణయానికి రావల్లారు. నుడా వైస్ చర్మన్, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ అధికారి అనూషా, నేషనల్ హై వే అథారిటి ప్రాజెక్ట్ డైరెక్టర్ యం.కే.చౌదరి, డి.పి.ఓ వసుమతి, డి.యఫ్.ఓ, ట్రాఫిక్ సి ఐలు, రాష్ట్ర టీడీపీ నాయకులు గిరిధర్ రెడ్డి, మండల రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. సేకాన్ (SECON) సంస్థ ప్రతినిధి శరత్ పి.పి.టి ద్వారా ప్రాజక్ట్ వివరాలను సమావేశానికి వివరించారు.

## రెడ్ క్రాస్‌లో ఘనంగా జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

- రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కలెక్టర్





**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్స వ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చైర్మన్ వాకాటి విజయ కుమార్‌రెడ్డి, వైస్ చైర్మన్ చమర్తి జనార్ధన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ హిమాన్షు శుక్లా ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హెన్రీ డ్యూనాంట్ విగ్రహాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. విగ్రహ దాత కలికి శ్రీహరిరెడ్డిని ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. తొలుత ఆయన తల సేమియా విభాగంలో వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలను పరిశీలించారు. తలసేమియా పిల్లలను ఆప్యాయంగా పలకరించారు. వారికి అందుతున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. వాడవాడలా రెడ్ క్రాస్ సేవలు(రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు) కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జీన్ హెన్రీ డ్యూనాంట్, డాక్టర్ జేబి జోలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అంగరంగ వైభవంగా ముగ్గురమ్మల ఉత్సవం

**అమ్మా...తల్లి..దీవించి కాపాడమ్మా..** **ముగ్గురమ్మల ముచ్చటను చూచితరించాం..**







**అల్లూరు, జనవరి 7 ప్రభాతవార్త :** అల్లూరు గ్రామ దేవతలైన శ్రీగంగమ్మ, శ్రీ కలుగోలమ్మ, శ్రీ పోలేరమ్మ అమ్మవార్ల ఉత్సవాన్ని బుధవారం అంగరంగ వైభంగా నిర్వహించారు. ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ ఉదయం అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అల్లూరులో ఈ పండగ అంబరాన్ని తాకడంతో పండుగ వాతావరణం నెలకొంది మంగళవారం అర్థరాత్రి నుండే మొదలు కావడంతో అమ్మవార్లకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం నుంచే దీపారాదన, పూలతో అలంకరించి నంది బొమ్మ సెంటర్‌లో ఇద్దరు అక్కచెల్లెలైన అమ్మవార్లు చిన్నచెలులలు శ్రీ పోలేరమ్మ అమ్మవారిని గ్రామంలోనికి ఊరేగింపుకు రావాలని వేచి ఉండగా ఇద్దరు అక్కలు పిలుపు మేరకు చెల్లులు అయిన శ్రీ పోలేరమ్మతో కలుపుకొని ముగ్గరు కూడా ఊరేగింపుగా బయలుదేరారు. ఆల్లూరు గ్రామంలోకి గజమాలతో స్వాగతించారు. గ్రామంలోకి ప్రవేశించి ముగ్గరు అక్కచెల్లెమ్మలైన అమ్మవారుల ఒకరి మొఖం ఒకరు చూసుకోకుండా ఊరేగింపుకు బయలుదేరే ఘట్టాన్ని మహిళలు, ప్రజలు, స్థానికులు కనులారా వీక్షించారు. మంగళ వాయిద్యాలు తప్పెట్లు తీన్మార్ బ్యాండ్లు కేరశ వేషదారణలతో కూడిన దేవతామూర్తులు నృత్యాలు, విచిత్ర వేషదారుణలతో బాణాసంచా పేలుళ్ళు మద్య వేడుకలు చూడ ముచ్చటగా ఉంది. ముగ్గరమ్మలకు భక్తిశ్రద్ధలతో మహిళలు, భక్తులు విచ్చేసి నైవేద్యాలు సమర్పించారు. బజర్దస్ట్ టీమ్‌తో నృత్యాలు, ఇతర కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజలను ఎంతగానో ఆకర్షించాయి. మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, అల్లూరు ఉత్స వ కమిటీ సభ్యుల నడుమ ఈ ఉత్స వాలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ ఉత్స వానికి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. విద్యుత్‌శాఖ అధికారులు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకొన్నారు.

## జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు విశ్వసాయి విద్యార్థి ఎంపిక



**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త–విద్య** 11 నుండి 15వ తేదీ వరకు చతీస్‌ఘడ్ రాష్ట్రంలోని రాజ్నాధ్‌గాన్‌లో నిర్వహించనున్న 69వ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్–17 జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొనే రాష్ట్ర జట్టుకు నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని విశ్వసాయి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్స రం చదువుతున్న కాకాణి జీవన్‌రక్షిత్ ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సత్యనారాయణ, విద్యాసంస్థల డైరెక్టర్ వై.శివసంకేత్‌లు విద్యార్థిని అభినందించి, జాతీయస్థాయి పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. అలాగే నగరానికి చెందిన కాకాణి జీవన్ రక్షిత్ రాష్ట్ర జట్టుకు ఎంపిక కావటం పట్ల జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష్య , కార్యదర్శులతోపాటూ, సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తంచేశారు.

## ఈ గవర్నెన్స్ పై శిక్షణ



**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త** ఈ గవరెన్స్ పై అవగాహన పెంచుకోవాలని సూచించారు డిప్యూటీ ఎంపీడీఓ మోహన్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గూడూరు, చిల్లకూరు, కోట, మనుబోలు మండలాలకి చెందిన పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్‌లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన రంగంలో వస్తున్న సాంకేతిక మార్పులను ఆకళింపు చేసుకుంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించవచ్చని సూచించారు. సాంకేతికత వల్ల సత్వర, పారదర్శక సేవలను అందించవచ్చన్నారు. ఉద్యోగులు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల డిప్యూటీ డిఈవోలు, పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## థాయిలాండ్ ఐసీయూలో ఉన్న నెల్లూరు వాసికి
### మంత్రి నారాయణ అండ



**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త –వైద్యం** థాయిలాండ్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న నెల్లూరు వాసి నవీన్ కుమార్‌కు అవసరమైన వైద్య సహాయం అందించేందుకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కృషి చేస్తున్నాఉ. ఏపీ ఎన్టీఆర్టీ చైర్మన్ వేమూరి రవి, ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమీషనరల్ ప్రవీణ్ కుమార్ లకు సమాచారం అందించి అండగా నిలవాలని కోరారు. నెల్లూఉ సిటీ మూడో డివిజన్ మైపాడుగేట్ సెంటర్‌కు చెందిన మద్దూరు సుబ్బారావు కొడుకు మద్దూరు నవీన్ కుమార్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగం చేసేందుకు హైదరాబాద్ వెల్లాడు. అక్కడే ఉంటూ అవకావం కోసం ఎదురు చూస్తున్నాడు. అక్కడ నుంచి థాయిలాండ్ వెళ్లిన నవీన్ కుమార్ అస్వస్థతకు గురై కుప్పకూలిపోయాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లిన నవీన్ కుమార్‌ను స్నేహితులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఐసీయూ లో చికిత్స పొందుతున్న నవీన్ కుమార్ పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో నెల్లూరులోని కుటుంబ సభ్యులకు స్నేహితులు సమాచారం అందించారు. దిక్కుతోచని అయోమయంలో పడిన బంధువులు మంత్రి నారాయణ దృష్టికి విషయం తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన మంత్రి నారాయణ అన్ని విధాల సహాయ సహకారాలు అందించి అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. నవీన్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఏపీ ఎన్ఆర్టీ చైర్మన్ వేమూరి రవి, ఢిల్లీలోని ఏపీ రెసిడెంట్ కమీషనర్ ప్రవీణ్ కుమార్‌లకు సమాచారం అందించి అండగా నిలవాలని అవసమైన వైద్య చికిత్సతో పాటు ఇతర సాయం అందించాలని కోరారు. నవీన్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటూ అందుతున్న వైద్య సహాయంపై మంత్రి నారాయణ ఎప్పటి కప్పుడు ఆరా తీస్తున్నారు. విషయం చెప్పిన వెంటనే స్పందించి నేనున్నానని భరోసా ఇచ్చి కొండంత అండ ఇచ్చిన మంత్రికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# సర్వేపల్లి అభివృద్ధిలో కీలక మలుపు

**ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్న**
**ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**
**సీఎస్సార్ నిధులతో సంపూర్ణ సహకారం అందిస్తున్న SEIL కంపెనీ**
**మొన్న పొదలకూరులో డయాలసిస్ సెంటర్**





**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త :** వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయి గుర్తింపు. నేడు బ్రహ్మదేవంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మొదటి దశలో రూ.20 కోట్లతో ముత్తుకూరు మండలం బ్రహ్మదేవంలో హాస్పిటల్ నిర్మాణానికి ముందుకొచ్చిన SEIL 30 పడకలతో నిర్మిస్తున్న ఆస్పత్రిలో ప్రజలకు వైద్యసేవలతో పాటు మెడికల్ టెస్టులు కూడా ఉచితమే సోమిరెడ్డి ప్రత్యేక వినతితో ఆస్పత్రి స్థాయిని 50 పడకలకు పెంచేందుకు కూడా సన్నాహాలు ఆస్పత్రి ప్రాంగణంలోకి రోగి ప్రవేశించి కోలుకుని బయటకు వెళ్లే వరకు అన్నీ ఉచితమే భోజనం కూడా SEIL ఆధ్వర్యంలోనే నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు ఉచిత శిక్షణ ఉదయం 11 గంటలకు గురువారం బ్రహ్మదేవంలో SEIL కంపెనీ ఆధ్వర్యంలో ఆస్పత్రి నిర్మాణానికి భూమిపూజ టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యాక శంకుస్థాపన సీఎస్ఆర్ నిధుల సద్వినియోగంలో విజయవంతంగా ముందుకు సాగుతున్న సోమిరెడ్డి SEIL కంపెనీ సీఎస్ఆర్ నిధులతో సర్వేపల్లిలో ఇప్పటికే అనేక కార్యక్రమాలు రూ.1.30 కోట్లతో డయాలసిస్ యూనిట్లో 3 బెడ్లు, పొదలకూరు, వెంకటాచలం సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యాధునిక స్కానర్లు, వాటర్ ప్లాంటు, కంప్యూటర్లు, జనరేటర్లు తదితర పరికరాలు రూ.2.10 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా 42 వాటర్ ప్లాంట్లు, పొదలకూరు, వెంకటాచలం పంచాయతీల్లో రూ.3.10 సోలార్ లైట్ల ఏర్పాటుకు చర్యలు ఐదు మండలాల్లోని ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న 8,9 తరగతుల విద్యార్థినులు 1875 మందికి రూ.95 లక్షలతో సైకిళ్ల పంపిణీకి సన్నాహాలు మల్లికార్జునపురం గిరిజన కాలనీని దత్తత తీసుకుని గిరిజనుల ఆర్థిక అభ్యున్నతికి ప్రోత్సా హం.

## వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కె.రాఘవేంద్రం



**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని వారి స్వగృహం లో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియచేసిన జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘువేంద్రం. ఈ కార్యక్రమం లో కోవూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రమేష్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టౌన్ శ్రీధర్ పాల్గొన్నారు.

## అధికారులపై విచారణ తప్పదు కాకాణి



**వెంకటాచలం, జనవరి 7, ప్రభాతవార్త :** వెంకటాచలం మండల కేంద్రం సర్పంచి మందల రాజేశ్వరిని అన్యాయంగా సర్పంచ్ పదవి నుంచి తొలగించడంతో హైకోర్టు ఉత్తర్వుల మేరకు తిరిగి పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సర్పంచ్‌కి వార్డు సభ్యులకు అభినందనలు తెలియజేసిన మాజీ మంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి వెంకటాచలం మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచ్ మందల రాజేశ్వరమ్మను అన్యాయంగా, లేనిపోని అభాండాలు వేసి సర్పంచ్ పదవి నుండి తొలగించడం దుర్మార్గం. మాజీ జెడ్పిటిసి సభ్యులు మందల వెంకట శేషయ్య పై కక్ష సాధింపులకు పాల్పడుతూ ఆయన సతీమణి రాజేశ్వరమ్మను బీసీ మహిళ అని కూడా చూడకుండా ఆమె పట్ల అవమానకరంగా ప్రవర్తించారు. రాజేశ్వరమ్మ హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు కాల పరిమితి విధించి తిరిగి విచారణ చేపట్టాలని,కాల పరిమితి దాటితే సర్పంచ్ పదవి నుండి తొలగిస్తూ జారీచేసిన ఉత్తర్వులు రద్దవుతాయని ప్రకటించింది. హైకోర్టు విధించిన కాలపరిమితి పూర్తి కావడంతో హైకోర్టు ఆదేశాల మేరకు రాజేశ్వరమ్మ తిరిగి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించింది. వెంకటాచలం గ్రామపంచాయతీ సర్పంచ్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరమ్మతో పాటు, గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యులందరికీనా అభినందనలు తెలియజేస్తున్నాను.

## ముత్తుకూరు లో ప్రత్యేక విద్యుత్ అదాలత్

**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెల్లూరు రూరల్ డివిజన్ వి.వి.లక్ష్మినారాయణ**
**33/11 కె.వి. సబ్ స్టేషన్, బ్రహదేవం కరెంటు ఆఫీస్**



**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త :** సమయం: మధ్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నెల్లూరు రూరల్ డివిజన్ పరిధిలోని ముత్తుకూరు, రాపూరు, నెల్లూరు రూరల్, పొదలకూరు సబ్ డివిజన్ల పరిధిలోని 9 మండలాలు రాపూరు, సైదాపురం, పొదలకూరు, మనుబోలు, కలువాయు, నెల్లూరు రూరల్, ముత్తుకూరు, టి.పి. గూడూరు,వెంకటాచలం మండలాలు మరియు సెక్షన్స్ రాపూరు, సైదాపురం, కలువాయు, మనుబోలు, పొదలకూరు, విరువూరు, కోడూరు, టి.పి.గూడూరు, వెంకటాచలం, ముత్తుకూరు, కావేరి నగర్, బుజబుజ నెల్లూరు, నారాయణ రెడ్డి పేట సెక్షన్స్ విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం విద్యుత్ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక విద్యుత్ అదాలత్ 8 వ తేదీ గురువారం మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు 33/11 కె.వి. సబ్ స్టేషన్, బ్రహదేవం కరెంటు ఆఫీస్ నందు కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రెడ్రెసెల్ ఫోరం (సి.జి.ఆర్.ఎఫ్) వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని నెల్లూరు రూరల్స్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వి.లక్ష్మినారాయణ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ అదాలత్ లో సి.జి.ఆర్.ఎఫ్.చైర్ పర్సన్. శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి, ఆర్థిక సభ్యులు జి. మధు కుమార్, సాంకేతిక సభ్యులు .శ్రీనివాసు బాబు, ఇండిపెండెం ట్ మెంబెర్ డబ్ల్యూ. విజయ లక్ష్మి, డిస్కం అధికారులు జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘువేంద్రం పాల్గొంటారని తెలిపారు. వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై వ్రాత పూర్వక ఫిర్యాదు ద్వారా తెలియపరచి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

## రైతుల భూములకు రక్షణగా రాజముద్రతో పాసు పుస్తకాలు



**కలువాయి జనవరి 7 ప్రభాతవార్త** రాష్ట్రంలో రైతుల భూములకు రక్షణగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు వెంకటగిరి శాసన సబ్యులు కురుగొండ్ల రామకృష్ణా పేర్కున్నారు. మండలంలోని చింతలపాళెం గ్రామంలో రెవిన్యూ శాఖ ఆద్వర్యంలో బుధ వారం గ్రామ సభను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతు కూటమి ప్రభుత్వం వచ్చాక రైతుల సమస్యకు విముక్తి ఇప్పుడు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో రిసర్వే పేరుతో తాతాలు సంపాదించిన ఆస్తుల మీద జగన్‌మోహన్‌రెడ్డి పోటోలు వేసుకున్న ఘనత ఆయనకే దక్కిందని ఎద్దెవ చేశారు. గత ప్రభుత్వం 5 ఏళ్ళు అబివృద్దిని పక్కడ పెట్టి నియంతృత్వ పాలన కొనసాగించారని అన్నారు. కేంద్రం సహయంతో రాష్ట్రంలో అన్ని విధాలా అభివృద్దిని కూటమి ప్రభుత్వం పరుగులు ఎత్తిస్తుందని ఆయన అన్నారు. గ్రామంలో 311 మంది అర్హులైన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలో మంచి నీటి ట్యాంకు శంకుస్దాపన చేయగా మిని గో కులం షెడ్‌లను ప్రారంభించారు. కలువాయి సేవ్ ఉద్యమకారులు, యువకులు కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించేందుకు ఎమ్మేల్యే చేసిన కృషికి అభినందిస్తు కార్యక్రమంలో పాల్గోని గజమాలతో సత్కరించారు. కేకు కట్ చేయించారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ చల్లా రఘురామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లునాయుడు, హరిబాబునాయుడు, సొసైటీ అద్యక్షులు జగదల్‌నాయుడు, నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి, చల్లా శ్రీనివాసులురెడ్డి, దండు పెంచలయ్య, పీర్ల సోమయ్యయాదవ్, మైనార్టీ నాయకులు ఎస్‌కె సందాని, వెంకయ్య, హరిబాబు, సుభాను, జాపర్, ఆవుల జనార్దన్, సురేష్‌నాయుడు, తహసిల్దారు కృష్ణారెడ్డి, ఎంపిడిఓ శైలజా, తదితరులు పాల్గోన్నారు.

## నాయిబ్రాహ్మణులకు ఘన సన్మానం



**బుచ్చి జనవరి 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీకోదండరామస్వామి దేవస్దానంలో బుధవారం త్యాగరాజస్వామి జయంతి సందర్బంగా నాయి బ్రాహ్మణుల సంగీత కచేరి జరిగింది. ఈకార్యక్రమంలో 8 మంది నాయి బ్రాహ్మణ కళాకారులను బుచ్చి గోపాలకృష్ణయ్య స్కూల్ కరస్పాండెంట్ నేల నూతల శ్రీదర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ఈవృత్తి పవిత్రమైనదని హిందూదర్మ, ప్రతి కార్యక్రమంలో వీరి పాత్ర ప్రముఖమైనదని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో గుడ్లూరు ఫణి కుమార్ శర్మ, భక్తులు పాల్గోన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రజల వద్దకే అధికారులు



**మనుబోలు జనవరి 7 ప్రభాతవార్త** మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామంలోని పంచాయితీ కార్యాలయం వద్ద వన్ మంత్ వన్ విలేజ్ పోర్ విజిట్స్ అన్న కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు రమాదేవి మాట్లాడుతు ప్రతి నెల ఒక్క గ్రామంలో నాలుగు విజిట్స్ అన్న కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రవేశపెట్టారని ఇందులో భాగంగా వచ్చే భూ సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తామన్నారు. నాలుగు నెలల లోపల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. లేని ఎడల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళతమన్నారు. ఈ అవకాశాన్ని గ్రామ రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ అనురూప్ , ఆర్ఐ అరుణ్ తేజ, విఆర్ఓ శ్రీనివాసులు, డిజిటల్ అసిస్టెంట్ హేమ మాధురి, టిడిపి నాయకులు మన్నెమాల బాస్కర్‌రెడ్డి, మన్నెమాల ఆదినారాయణరెడ్డి, కొండ్రెడ్డి ఉమామహేశ్వర్‌రెడ్డి, ఉడతా హరిబాబుయాదవ్ తదితరులు పాల్గోన్నారు.

## కోవూరువారిపాల్యెం మార్గాన్ని జేసిబితో గండి పూడికతీత



**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త** బల్లవోలు గ్రామ పంచాయితీ పరిధిలోని కోవూరువారిపాలెం గ్రామం నందు నివసిస్తున్నటువంటి రైతుల అభ్యర్ధన మేరకు గత కొంతకాలంగా బల్లవోలుల నుంచి కోవూరు వారిపాలెం వెళ్ళు మార్గంలో ఉన్నటువంటి రహదారి గత దిత్వ తుఫాన్ కారణంగా అక్కడక్కడ గండ్లు పడి తెగిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇది కాక దారి మొత్తం కంపచట్లతో నిండిపోయింది. ఈ రహదారి గుండా రోజు వెళ్లి రైతులు 300 ఎకరాలకు వరకు పంటలు పండించుకుంటారు. ఇటీవల బల్లవోలు డ్రైనేజీ కాలువ పూడికి సమయంలో పూడికతీసిన మట్టిని హిటాచి గట్టుమీద ఎలా పడితే అలా వేయడం వలన రైతుల తమ పొలాల్లోనికి వెళ్ళుటకు చాలా ఇబ్బంది పడ్డారు. మరి కొన్ని రోజుల్లో వరి నాట్లు ప్రారంభమవుతున్న సందర్భంగా రెండు రోజుల క్రితం ఆ గ్రామ రైతులందరూ కలిసి స్థానిక బల్లవోలు గ్రామం టిడిపి నాయకుడు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి దృష్టికి సమస్య తీసుకురావడం జరిగింది. వారి సహకారంతో కొత్తచెరువు సాగునీటి సంఘం అధ్యక్షురాలు చెరుకూరు ఆదమ్మ, మాజీ తెలుగు మహిళ అధ్యక్షురాలు చెరుకూరు పద్మజల ఆధ్వర్యంలో తమ సొంత నిధులతో సాగునీటి సంఘం ఉపాధ్యక్షుడు పెనుబాకల చిన ముత్యాలయ్య దగ్గరుండి రైతులందరి అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని జెసిబి సహాయంతో ఉదయం నుంచి రాత్రి 10:00 వరకు కోవూరువారిపాలెం వెళ్ళు మార్గంలో పడిన గండ్లను ముందుగా మట్టితోలి దాని మీద గ్రావెల్ పరిచి వాహన చోదకులకు అంతరాయం కలగకుండా రహదారిని మరమ్మతులు చేయించడం జరిగింది. రోడ్డుకడ్డుగా ఉన్నటువంటి కంపచెట్లన్నిటిని తొలగించడం జరిగింది. అలాగే రైతులు తమ పొలాల్లోకి వెళ్ళుటకు బల్లవోలు డ్రైనేజీ కాలువ మీద జెసిబి సహాయంతో వారికి దారి సౌకర్యం ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కోవూరు వారిపాలెం గ్రామ రైతులందరూ అడిగిన వెంటనే స్పందించి రహదారిని మరమ్మతులు చేయించినందుకు, ముళ్ళ చెట్లను పీకించినందుకు, డ్రైనేజీ కాలవ మీద రాకపోకలకు బండి బాట ఏర్పరిచినందుకు టిడిపి నాయకులు వినయ్ కుమార్ రెడ్డికి, ఆదెమ్మకి మాజీ తెలుగు మహిళా అధ్యక్షురాలు చెరుకూరు పద్మజకి ధన్యవాదాలు తెలిపారు.

## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి




**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త** భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్యదర్శి కత్తి రవి. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షే మమే, తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్య దర్శి కత్తి రవి పేర్కొన్నారు. ఆదివారం గూడూరు పట్టణం లోని తాహసిల్దార్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మి కులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో గూడూరు భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి మీరా భాయ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని నిధులను ఇతర అవసరాలకు మళ్లించి వాడుకున్నారని ఎద్దేవా చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని నిర్వీర్యం చేశారని పేర్కొన్నారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని సుమారు 40 వేలకు పైగా రాష్ట్రంలో పెండింగ్ క్లైములు పరిష్కారానికి నోచుకోకుండా ఉందని తెలిపారు. కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీ మేరకు భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తిరిగి పునరుద్ధరించాలని తెలిపారు. పెండింగ్ క్లైములు ను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు, పెళ్లిళ్లకు ప్రసవాలకు అందివ్వాల్సిన డబ్బులు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే చాలా ప్రమాదాలలో చాలామంది కార్మికులు అంగవైకల్యం చెందారని కొంతమంది చనిపోయారని వారికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం నుండి అందించవలసిన నిధులు వెంటనే తక్షణమే వారికి అందివ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి.శశి కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు సునీల్, షబీర్, సాద్విక్, మస్తాన్, జిలానీ, మధు, శివ, కుమార్, అఖిల్, రసూల్, నజీర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సహకార సంఘం రిలే దీక్షలు



**గూడూరు, జనవరి 7, ప్రభాతవార్త** గూడూరు సహకార సంఘ ఉద్యోగుల రిలే నిరాహార దీక్ష కార్యక్రమం బుధవారం మూడవరోజు గూడూరు బ్రాంచ్ నందు జిల్లా జనరల్ సెక్రెటరీ రామా నాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంఘీభావంగా గూడూరు బ్రాంచ్ చీఫ్‌మేనేజర్ హరికృష్ణ కుమార్, మేనేజర్ హరిత, అసిస్టెంట్ మేనేజర్ సరిత, సూపర్వైజర్స్ రామ్ సాయి, చంగయ్య, ప్రజ్ఞ, గూడూరు బ్రాంచ్ డైరెక్టర్ రాధాకృష్ణ, గూడూరు నెంబర్ 24 పిఎసిఎస్ సిఈఓ యనమల నారాయణ, జయంపు పిఏసిఎస్ సీఈవో నారాయణరెడ్డి, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 7న నవోదయ ప్రవేశ పరిక్ష

**మర్రిపాడు, జనవరి7 ,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 సంవత్సరంలో 9,11 తరగతుల్లో చేరేందుకు ఫిబ్రవరి 7న ప్రవేశ పరిక్ష జరుగుతుందని కళాశాల ప్రిన్స్‌పాల్ కె.పార్వతి తెలిపారు. ఈ పరిక్షకు సంబంధించిన హాల్ టిక్కెట్లు బుధవారం (జనవరి7వ తేదీ)న వెలువడ్డాని, ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్ధులు హాల్ టిక్కెట్లను నెల్లూరుజిల్లాలోని అన్ని కామన్ సర్వీస్ కేంద్రాల్లో నవోదయ విద్యాలయ సమితి వెబ్‌సైట్ ద్వారా విద్యార్ధి రిజిస్ట్రేషన్ నెంబరు, పుట్టిన తేదీని ఉపయోగించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. హాల్ టిక్కెట్లను జవహర్ నవోదయ విద్యాలయం నుండి పొందవచ్చునన్నారు. ప్రవేశపరిక్షకు సంబంధించి ఏ సమాచారమైనా నవోదయ విద్యాలయంలో 8985007588, 9866728938 ఫోన్‌నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ప్రిన్స్‌పాల్ పార్వతి తెలిపారు.

## నేడు నెల్లూరు రూరల్ మండలం సర్వసభ్య సమావేశం



**నెల్లూరు అగ్రికల్చర్, జనవరి 7, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండల సర్వసభ్య సమావేశం 8వ తేదీన గురువారం ఉదయం 10.30గంటలకు ఎంపీడీవో కార్యాల యం లోని సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ఎంవీ రమణమ్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరు కావాలన్నారు. మండల స్థాయి అధికారులు, తమ శాఖల పూర్తి సమాచారంతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం



**సైదాపురం, జనవరి 7, ప్రభాతవార్త** ప్రజా సమస్యలు ప్రజల ముంగిటే త్వరితగతిన పరిష్కారం చేయడం జరుగుతుందని తహసీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. వన్ మంత్- వన్ విలేజ్- ఫోర్ విజిట్స్‌లో భాగంగా మండల పరిధిలోని చాగణం గ్రామంలో మొదటి విడత రెవెన్యూ, ఇతర సమస్యలపై బుధవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై గ్రామస్తుల నుండి 12 అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రదీప్ కుమార్, నాయకులు కందాటి జయరాఘవరెడ్డి, కందాటి దయాకర్‌రెడ్డి, విజిల్‌రెడ్డి, రాఘవరెడ్డి, మల్లి సిద్దయ్య, మంపు సుబ్బరామయ్య, అధికారులు పాల్గొన్నారు.

## ఛాంపియన్ ఫార్మర్స్‌కు అవగాహన సదస్సు



**వింజమూరు, జనవరి 7, ప్రభాతవార్త** వింజమూరు సహా య వ్యవసాయ సంచాలకుల కార్యాలయం నందు వింజమూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలోని ఛాంపియన్ ఫార్మర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా నెల్లూరు జిల్లా వ్యవసాయ అధికారి పి.సత్యవాణి ఆత్మ ప్రాజెక్టు డైరక్టర్ వి.శారద హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో ఉపయోగించు నానో యూరియా, నానో డీఏపీ లింగాకర్షక బుట్టలు, లూర్స్, సూడోమోనాస్ ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్యవాణి మాట్లాడుతూ ఛాంపియన్ ఫార్మర్స్ వ్యవసాయంలో నూతన ఒరవడి పాటించి తోటి రైతులకు ఆదర్శంగా నిలవాలని, వ్యవసాయంలో ఆధునిక యంత్ర పరికరాలను వాడి సాగు ఖర్చు, సమయాన్ని తగ్గించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఆత్మ ప్రాజెక్టు డైరక్టర్ వి.శారద మాట్లాడుతూ రైతులు ఏమైనా ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేయు వారికి, ఆత్మ ప్రాజెక్టు ద్వారా పరిమితులకు లోబడి ఆర్ధిక సహాయం చేయగల వారమని తెలిపారు. వింజమూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.శేషగిరి మాట్లాడుతూ బ్యాంకు రుణం ద్వారా రైతులకు, వ్యవసాయ యంత్ర పరికరాలు అందిస్తున్నామని , కావాల్సిన రైతులు అప్లికేషన్ ఫారంను, మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మండల వ్యవసాయాధికారి ఏ.వాసు, కలిగిరి, జలదంకి, కొండాపురం మండల వ్యవసాయాధికారులు, ఏఈఓలు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**వింజమూరు, జనవరి 7, ప్రభాతవార్త** వింజమూరులోని రవి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం ముం దస్తు సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. పాఠశాల యాజమాన్యం జి.శ్రీనివాసులు, మహేష్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను మూడు రోజులుగా జరుపుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజున భోగి సంబ రాలను జరిపారు. ముం దుగా వారి తల్లిదండ్రులచే విద్యార్థులకు భోగి పళ్ళు పోయించారు. ఉపాధ్యాయుల ఆశీస్సులు అందజేశారు. మధ్యాహ్నం ముగ్గుల పోటీ, గాలిపటాల పోటీ నిర్వహించారు. అనంతరం పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ఈనాటి పిల్లలకు తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరంలో విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిపే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ పిల్లల్లో నూతన ఉత్సాహాన్ని కలిగిస్తున్నా మన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలలో విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేసి చూపిస్తా : వనిపెంట



**వింజమూరు, జనవరి 7, ప్రభాతవార్త** వింజమూరు పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎంపీపీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి మాట్లాడుతూ హైమావతి పదవీ కాలం తక్కువ ఉన్నప్పటికి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో తొలి దశలో 10 కోట్లతో ప్రధాన డ్రైనేజీలు అవసరమైన చోట్ల బ్రిడ్జిలు సెంట్రల్ లైటింగ్ పాతూరు చెరువు ఆధునికరణ పనులు చేపడతానని తెలియజేశారు. 40 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న నాయకులు ఏ మాత్రం వింజమూరు పట్టణాన్ని అభివృద్ధి చేశారో చెబితే నేను ఏమి అభివృద్ధి చేశానో చెప్తానన్నారు. ఆరు నెలల కాలంలోనే అభివృద్ధి చేసి చూపిస్తాను అన్నారు. నాలుగు సంవత్సరాల క్రితమే వనిపెంట హైమావతి ఎంపీపీ అయ్యే అవకాశం ఉన్నప్పటికి ఇచ్చిన మాట కట్టుబడి ఎనగలు మోహన్‌రెడ్డిని ఎంపీపీ చేసుకోవడం జరిగిందన్నారు. ఆ రోజు ఒప్పందాన్ని దిక్కరించడంతో అవిశ్వాసంతో మహనీయుడని విశ్వాసం కోల్పోయారన్నారు. వైసీపీ బీఫామ్ తీసుకున్న పోలల కొండారెడ్డి ఆనాడే ఎంపీపీ కాలేదని నేడు అతను ఆశపడడం అవివేకం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందే వైసీపీనే వీడి 6 మంది ఎంపీటీసీలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు అన్నారు. ఆ తర్వాత ఇద్దరు ఎంపీటీసీలు నా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందన్నారు. జనసేన ఎంపీటీసీతో కలుపుకుంటే 9 మంది ఎంపీటీసీలు సభ్యులు ఉన్నారని, ముగ్గురు ఎంపీటీసీలతో వైసీపీ నాయకులు ఎలా నెగ్గాలని రాజకీయం చేశారో ప్రజలకు వివరించాలన్నారు. మా ఎంపీటీసీలు ఇద్దరిని కిడ్నాప్ చేసి మా పై నిందలు సరైన పద్ధతి కాదన్నారు. ముఖ్యంగా వింజమూరు పట్టణంలో డ్రైనేజీ ఏర్పాటు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు, చెరువు ఆధునీకరణ పనులు సెంట్రల్ లైటింగ్ తదితరులు పనులు చేసి ఒక మోడల్ పట్టణంగా తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి రంగారావు, సర్పంచ్ ఎన్.సృజన, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలత, ఎంపీటీసీ సభ్యులు పల్లా పురుషోత్తం, కాటం ప్రసన్న, సాదం మౌనిక, గవ్వల మల్లిఖార్జున, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, మాజీ ఎఫ్సీఐ డైరక్టర్ అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, క్లస్టర్‌ఇన్‌చార్జి చేబ్రోలు వసంతరావు, సీనియర్ నాయకులు మందాల శ్రీనివాసులు నాయుడు, గణపం సుదర్శన్‌రెడ్డి, కో కన్వీనర్ పాములపాటి మాల్యాద్రి, బీజేపీ మండల అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ, సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు పులిచర్ల వెంకట నారాయణ, తెలుగు మహిళా అధ్యక్షురాలు నూతలపాటి జయలక్ష్మీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంటపట్ల వెంగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖాజా మస్తాన్, టెలికాం డైరక్టర్ తాటికొండ అనూష, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, వాసు నాయుడు, బసిరెడ్డి జయంత్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు దామా మహేష్, ఉదయగిరి కన్వీనర్ సీహెచ్ బయన్న, కొండాపురం కన్వీనర్, పోలునేని చంద్రబాబునాయుడు, కలిగిరి సీఐ వెంకట నారాయణ, పంచాయతీ కార్యదర్శి కొప్పోలు రామారావు, కూటమి నేతలు, మహిళలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అడ్డు ఉన్నాడని హతమార్చారు

**నెల్లూరు క్రైమ్, జనవరి 7, ప్రభాతవార్త:** అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని ఒక వ్యక్తిని హతమార్చారు. మంగళవారం రాత్రి చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలను సంతపేట సీఐ సోమయ్య తెలిపారు. ఆయన తెలిపిన సమాచారం మేరకు ఆత్మకూరుకు చెందిన జ్యోతికి, కోటకు చెందిన లీలా మోహన్‌తో పదేళ్ల కిందట వివాహం అయింది. వీరికి ఇద్దరు పిల్లలు. కొంతకాలం కిందట వీరిద్దరూ విడిపోయారు. అనంతరం ఏడాది కిందట కడప జిల్లా ఒంటిమిట్టకు చెందిన సాయి తో పరిచయం ఏర్పడింది. అప్పటినుండి ఇద్దరు సహజీవనం చేస్తూ వచ్చారు. మూడు నెలల కిందట అతని నుండి విడిపోయి నెల్లూరుకు వచ్చిన జ్యోతి ఇక్కడ కర్ణాటక వచ్చిందన్న శివ (27)తో పరిచయం ఏర్పడి అతనితో సహజీవనం చేస్తూ వచ్చింది. ఇటీవల నెల్లూరుకు వచ్చిన సాయి ఈ విషయం గమనించి ఎలాగైనా శివ అడ్డు తొలగించాలని నిర్ణయించుకుని మంగళవారం రాత్రి రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న శివ, జ్యోతిలపై తన స్నేహితుడు అశోక్‌తో కలిసి ఇద్దరిపై దాడి చేశాడు. ఈ ఘటనలో శివ అక్కడికక్కడే మృతి చెందగా, జ్యోతికి తీవ్ర గాయాలు కావడంతో పోలీసులు ఆసుపత్రికి తరలించి సంతపేట పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు



**ఉదయగిరి, జనవరి 7, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరి మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విక్రమ సింహపురి విశ్వఇద్యాలయం అంతర్ కళాశాల జోనల్ స్థాయి క్రికెట్ పోటీలు ఉదయగిరి జోన్‌కు ఆత్మకూర్ జోన్‌కు పోటీ విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీ ఆత్మకూర్ జోన్‌లోని పలు కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కాగా బుధవారం నిర్వహించిన తుది పోరులో సీతారామ డిగ్రీ కాలేజీ సీతారాం పురం అతిధ్య కళాశాలైన మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉయదగిరి పోటీ పడగా స్వల్ప స్కోర్ తేడాతో సీతారాంపురం డిగ్రీ కళాశాల గెలుపొంది విజేతలుగా నిలిచారు. ఉదయగిరి డిగ్రీ కళాశాల విద్యార్థులు ద్వితీయ స్థానం పొంది న్నరఫ్‌లుగా నిలిచారు. దీన్ని పురష్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణస్వామి ఇరు టీం లా క్రీడాకారులను అభినందించి బహుమతి ప్రధానోత్సవం చేసి క్రీడలు మానసిక విలాసంతో పాటు అత్యున్నత స్థాయికి వెళ్లేందుకు కూడా ఉపయోగపడతాయి ప్రతి ఒక్కరూ చదువుతో పాటు ఏదో ఒక క్రీడకు నిష్టతో నెరవేర్చాలని ఆశించారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ డైక్టర్ ఎం.రమేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేసీ విక్రంతో పాటు తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## స్వామిత్ర సర్వేపైపై డివిజనల్ అధికారి తనిఖీలు



కలిగిరి, జనవరి07, ప్రభాతవార్త; కలిగిరి మండలంలో జరుగుతున్న స్వామిత్ర సర్వేపై కావలి డివిజనల్ అధికారి వెంకట రమణ బుదవారం తనిఖీలు నిర్వహించినారు. ఈ సందర్భంగా డివిజనల్ అధికారి మండలంలో తిరిగి కలిగిరిలో జరుగుతున్న కార్యక్రమంలో యంపిడిఓ ప్రత్యూష తోకలసి సర్వేజరిగే ప్రాంతాలలో పర్యటించారు. అనంతరం యంపిడిఓ కార్యాలయంలో జరిగిన పంచాయితీ కార్యదర్సి లుసమావేశంలో మాట్లాడుతూ ఇంటిపన్నుల బకాయిలను 100శాతంచెప్పిన విదంగా వసూలు చేయాలన్నారు. ఇంటిపన్నులతోపాటు, నీటిపన్నులువసూలు చేయాలన్నారు. అదేవిదంగా శానిటేస్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. స్వచ్ఛ సంక్రాంతి ,పారిశుద్యంపనులపైరివ్యూ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో యంపిడిఓ ప్రత్యూష, కలిగిరి పంచాయితీ కార్యదర్సి ఇ. రవిచంద్ర పాల్గొన్నారు.

## సర్వర్ రానిచోట్ల టవర్లు ఏర్పాటు చేసేందుకు మరిన్ని సంస్థలు కృషి చేయండి;యంఎల్ఏ కాకర్ల



**కలిగిరి, జనవరి 7, ప్రభాతవార్త;** ప్రజలకు సెల్‌పోన్ వాడకం జీవితంలో ఒక బాగమైందని ఆలాంటి పోన్ జీవితం లోచాలా ప్రాంతాలలో టెలిపోన్ టవర్లు సరిగా పనిచేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఉదయగిరి శాసన సబ్యులుకాకర్ల సురేష్ తెలిపారు. బుదవారం కొండాపురం మండలం వెళ్తా మార్గమద్యంలో కలిగిరిలో కొంతసేపు ఆగారు. ఈసందర్బంగా అక్కడికి చేరిన బియస్ యన్‌యల ప్రతినిదులతోపాటు, ఎయిర్‌టెల్, ఐడియాఇతర సంస్థల ప్రతినిదులు యంఎల్‌ఏను కలిశారు. ఈసందర్బంగా యంఎల్‌ఏ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో సెల్ టవర్లు సిగ్నిల్స్ అందక పోన్లు పని చేయడంలేదన్నారు. దీనితో ప్రజలకు సెల్‌సేవలకు అంతరాయం ఏర్పదుతుందని ఇదేవిషయం ప్రజలు తమ దృష్టికి అనేక సార్లుతీసుకు రావడంజరిగిందన్నారు. దీనిపై చర్చించగా బియస్ యన్‌యల్‌వారు ఉదయగిరి నియోజకవర్గంలో సిగ్నిల్ అందని చోట్ల సెల్ టవర్లు బిగించేందుకుఒప్పుకోవడం జరిగిందన్నా రు. మిగిలిన కంపెనీల వారుకూడా వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గంలో సెల్‌టవర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీనిపై బియస్‌యన్ ఎల్ కావలి సబ్‌డివిజన్ డివిజనల్‌ఇంజనీరు ప్రభాకర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని బియస్‌యన్‌ఎల్ సెల్ టవర్ల సిగ్నిల్ చెక్‌చేసే క్రమంలో తిరుతున్నామని ఆక్రమంలోనే యంఎల్‌ఏ గారిని కలసి వివరాలు అందజేయడం జరిగిందన్నారు. కొండా పురం మండల టెలిపోన్ అడ్వజర్ కమిటీ డైరక్టర్ తాటికొండ అనూష్, కొండాపురం మండల నాయకులు ఉన్నారు.

## కరెంటోళ్ళ ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం



**ఉదయగిరి, జనవరి 7, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి కరెంటు ఆఫీసు నందు బుధవారం ప్రత్యేక అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయగిరి మండల పరిధలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో లో ఓల్టేజి సమస్యను పరిష్కరించాలంటూ అధికారులకు విన్నవించుకున్నారు. కరెంట్ వినియోగంపై ఎస్సీ ఎస్టీలకు గ్రామాలలో అవగాహన కల్పించాలని తెలిపారు. కరెంటు వినియోగదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. వెంటనే వినియోగదారుల సమస్యను తీరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి, రిటైర్డ్ జడ్జి ఆర్థిక సభ్యులు జి.మధు కుమార్, సాంకేతిక సమస్యలు ఏ.శ్రీనివాస బాబు, స్వతంత్ర సభ్యులు డబ్ల్యూ విజయలక్ష్మీ, ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఎం.భాను నాయక్, ఉదయగిరి ఏఈ చంగయ్య, కరెంటు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలిగిరిలో జరిగే హిందూ సమ్మేనంకు రండి



కలిగిరి, **జనవరి 7, ప్రభాతవాం** మండల కేంద్రమైన కలిగిరి లోని ఆవుల రమణారెడ్డి కల్యాణమండపంలో రేపు(శుక్ర వారం)జరిగే హిందూ సమ్మేళనం సభకు హిందూ బంధు వులందరూ తప్పక హాజరుకావాలని కలిగిరి మండల హిం దూ ధర్మకర్తల మండలి సబ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్బంగా గత రెండు రోజులుగా హిందూ సమ్మేళన కరపత్రాలను మండలంతోపాటు వివద ప్రాంతాలలో తిరుగుతూ ఇంటింటికీ అందజేస్తున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజాన్ని చైతన్న పరచే కార్యక్రమంలో బాగంగా, హిందువులనందరినీ ఒక చోట చేర్చి హిందూ పవిత్రను గురించి తెలిపేకార్యక్రమే ఈకార్యక్రమం అన్నారు. ఈకార్యక్రమా నికిఅతిరధమహారదులు ఎందరో హాజరుకానున్నారన్నారు.

## షూ సైజ్ ఎంట్రీ, టీఐఎస్, ఎఫ్ఏ3 పరిశీలించిన ఎంఈఓ



**ఉదయగిరి, జనవరి 7, ప్రభాతవార్త** మండల విద్యా శాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల దాసరపల్లి పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధి కారి విద్యార్థుల యొక్క షూ సైజ్ ఎంట్రీలను, టీఐ ఎస్ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, ప్రధా నోపా ధ్యాయులు టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో ఉపాధ్యాయుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని తెలియజేశారు. పార్మేటివ్ అసెస్మెంట్ 3 పరీక్షలను పరిశీలిస్తూ సమయపాలన పాటిస్తూ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు. పరీక్షల అనంతరం అసెస్మెంట్ బుక్లెట్స్ నందు మార్కులను నమోదు చేసి వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో మార్కులను నమోదు చేయాలని తెలియజేశారు. పాఠశాలల యొక్క అన్ని రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ ఖాదర్ భాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దగదర్తిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్



**దగదర్తి, జనవరి 7, ప్రభాతవార్త** స్థానిక విద్యుత్ కార్యాలయంలో బుధవారం ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి రిటైర్డ్ జడ్జి శ్రీనివాస్, ఆంజనేయ మూర్తి, విజయలక్ష్మీ, జీఎం మధు కుమార్, డీఈకేఎస్ బెనర్జీ, ఏడీఈ రవిచంద్ర, కావలి ఏడీఈ రవికుమార్, ఏఈ కాజా ఈ కార్యక్రమంలో పాల్గొని అర్జీను స్వీకరించారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగింది. ఐదు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. దగదర్తి నుంచి ధర్మవరంకు 11 కేవీ వైరు దగదర్తి గ్రామంలో గృహాలపై నుంచి పాత స్తంభాల నుంచి ఆ వైరు పంపించారని ఆ స్తంభాలు విరిగిపడే అవకాశం ఉందని ఆ చుట్టు పక్కల నివసించే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నామని అర్జీ దారులు తెలియజేశారు. ఏడీఈ రవిచంద్ర మాట్లాడుతూ ఈ అర్జీలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి లైన్‌మెన్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

## విపిఆర్ నేత్ర కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకోండి



**సీతారామపురం జనవరి 7 ప్రభాతవార్త** గత కొద్దిరోజులుగా సీతారామపురం మండలంలో విడతల వారిగా గ్రామగ్రామన విపిఆర్ పౌండేషన్ ద్వర్యంలో విపిఆర్ నేత్ర కంటి పరీక్షలు కార్యక్రమం జరుగుతుంది. అందులో భాగంగా బుదవారం మండల కేంద్రంలోనితహసిల్దారు కార్యాలయం ఎదురుగా ఉన్న ఖాళీ స్దలంలో ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలను పంపీణి చేశారు. ఈకార్యక్రమాన్ని తహసిల్దారు షేక్.ఫజిహా, సొసైటీ అద్యక్షులు సోమనబోయిన రాజశేఖర్, టిడిపి మండల యూత్ అద్యక్షులు పసుపులేటి వికాస్ బాబు, టిడిపి మండల యువనాయకుడు ఎడమ ప్రవీణ్‌కుమార్‌లు పరిశీలించారు. మాట్లాడుతు గురువారం ఉదయం సీతారామపురం పంచాయితీ పరిధిలోని సంగసానిపల్లి గ్రామంలో మద్యహ్నం నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే కార్మికుల కోసం ,గ్రీన్‌ఫీల్డ్ హైవే క్యాంపస్ వద్ద విపిఆర్ నేత్ర కార్యక్రమం జరుగుతుందని అన్నారు. అత్యాదునిక పరికరాలతో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి నాణ్యత గల కంటి అద్దాలను పంపీణి చేయడం జరుగుతుందని అన్నారు. విపిఆర్ నేత్ర ద్వారా వేలమంది పేదలకు ఉచిత కంటి పరీక్షలు చేసి అద్దాలు పంపీణి చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులకు ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు.

## మూడురోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు



**కోట, జనవరి 7 ప్రభాతవార్త** సహకార సంఘంలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి రాష్ట్ర జెఎసి ఇచ్చిన పిలుపు మేరకు కోట సహకార బ్యాంకు ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు బుదవారం కు మూడు రోజుకు చేరుకున్నాయి.. ఈ సందర్భంగా జెఎసి నాయకులు, ఊనుగుంటపాలెం సిఇఒ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ తమ సమస్యల పరష్కారం కొరకు శాంతియితంగా తమ నిరశన తెలుపుతున్నామన్నారు. సమస్యల పరిష్కారానికి నిరాహార దీక్ష చేపడుతున్నట్లు చెప్పారు. జీఓ నంబర్ 36ను వెంటనే అమలు చేయాలని, 2019లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సహకార సంఘాల షేర్ ధనంపై 6 శాతం డివిడెంట్ ఇవ్వాలని, సొసైటీ ఉద్యోగులకు ఆరోగ్యశ్రీ వర్తింపచేయాలని, 2019 నుంచి 2024 వరకు పిఆర్‌సి బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈధర్నాకు ఎన్‌సిసిబి బ్యాంకు ఉద్యోగులు సంఘీభావం తెలిపారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు తమ ఉద్యమాన్ని తీవ్రతను పెంచుతుతామన్నారు. ప్రభుత్వం సానుకూలంగా తమ సమస్యలను పరిష్కంచాలని ఆయన కోరారు. ఈ ధర్నాలో ఊనుగుంటపాలెం, నెల్లూరుపల్లి కొత్తపాలెం, చిట్టేడు, తిన్నెలపూడి, సిద్ధవరం సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## నూతన దుస్తులు పంపిణీ చేసిన రెడ్‌క్రాస్



**కావలి, జనవరి 7 ప్రభాతవార్త** :నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగను పురష్కరించుకొని మండ లం లోని తాళ్ళపాలెం గిరిజన కాలనీలో 35 గిరిజన కుటుంబాలకు స్థానిక రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం చీర, పంచ, టవల్, దుప్పటితో కూడిన దుస్తులు, చిన్నపిల్లలకు ఒక జత రెడిమేడ్ దుస్తులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మెన్ కె.హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు బెజ వాడ ప్రసన్నకుమార్, జనగర్ల మనోహర్, గొట్టిపాలి మనోరమ, రెడ్‌క్రాస్ వాలంటీర్స్ లోకేష్, రఘువరన్, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్దాలి ట్రస్ట్ సేవ : అభినందనీయం



**కోట, జనవరి7 ప్రభాతవార్త** కోట దళితవాడలో మృతిచెందిన దారా సుబ్బయ్య మృతి చెందారు. కుటుంబ సభ్యులు దార ప్రశాంతకు కోటలోని మద్దాలి ఛారిటబుల్ ట్రస్ట్ తరపున రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు తీగల సురేష్‌బాబు, తూపిలి రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ మద్దాలి సర్వోత్తమరెడ్డి ట్రస్ట్ ద్వారా సహాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. పంచాయతీ పరిధిలో ఎవరైనా పేద కుటుంబాల వారు మరణిస్తే అటువంటి వారికి తక్షణమే ఖర్చు కింద రూ.5 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. పలువురు భాదిత కుటుంభాల వారు మాట్లాడుతూ మద్దాలి ట్రస్ట్ ఆపద సమయంలో తామ కుటుంబాలను ఆదుకొవడం ఏంతో అభినందనీయమన్నారు. ఆట్రస్ట్ ప్రతినిధులకు త మంతా రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ట్రస్టు ప్రతినిధులు సుధీర్‌కుమార్‌రెడ్డి, మర్రి పోలయ్య, అని ల్, నాగార్జున, నీలిమ, పుట్టయ్య,వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆటల పోటీలలో పాల్గొనాలి



**కావలి, జనవరి 7 ప్రభాతవార్త** :అంతర్జాతీయ దివ్యాంగుల దినో త్సవాన్ని పురష్కరించుకొని నేడు నిర్వ హిస్తున్న ఆటల పోటీలలో ది వ్యాంగులు పాల్గొని టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు అఖిల్ భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్య దర్శి, కావలి దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు కోరారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు స్థానిక 16వ వార్డు, చంద్రబాబు నా యుడు కాలనీ రైల్వే టేగ్ తూర్పువైపు మైదానంలో దివ్యాంగుల ఆటల పోటీలు నేడు ఉదయం 9గంటలకు నిర్వహించడం జరు గుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా కావలి ఆర్డీఓ సన్నీ వం శీక్రిష్ణ, కావలి తహ శీల్దార్ శ్రావన్‌కుమార్, రూరల్ సిఐ రాజేశ్వరరావు, ముఖ్య అతిధులుగా హాజరవుతారని తెలిపారు. ఈ పో టీల్లో దివ్యాంగులు పాల్గొని బహమతులు అందుకోవాలని కోరారు.

## వంజవాకలో నేత్ర వైద్య శిబిరం



**కోట, జనవరి 7 ప్రభాతవార్త** కోట మండలం వంజివాక గ్రామంలో బుధవారం ఎం.వీరావు పౌండేషన్ ఛైర్మెన్ ముప్పవరపు లీలా మోహన్‌కృష్ణ ఆద్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా ఈ నేత్ర శిబిరాన్ని ఎంపిడివో దీలిప్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 సంవ్సరాలగాఈ సంస్ద 10 వేలకు పైగా సేవా కార్యక్రమాలను చేయడం ఏంతోనై అభినందనీయమన్నారు. విద్యార్దులకు రమేష నెల్లూరు వాసన్ ఐకేర్ వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా ముందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.నాగయ్య, కార్యదర్శి ఎం.విజయలక్ష్మీ, చంద్రగిరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## కత్తి కట్టాల్సిందే కాలు దువ్వాల్సిందే

**కోట, జనవరి 7 ప్రభాతవార్త** బంధుమిత్రులు, గ్రామస్తులు, పెద్దలు.. పిల్లలు ఏన్నో మధుర స్మృతులు.. సంస్కృతి సాంప్రదాయాల నడుమ నిర్వహించుకోవాల్సిన సంక్రాంతి సంబరాలు రాను రాను జూద శిబిరాలకే పరిమితం అవుతున్నాయి. మరో వారంలో పండగ సమీపిస్తుండటంతో పందెం నిర్వాహకులు భారీగా తీరంలో ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు సమాచారం. అధికారులేమో ఏటా మాదిరిగానే కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలంటూ ప్రకటనలు జారీ చేస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ఎస్ఐ. పవన్ కోడి పందేల నిరాహాకుల పై దాడులు చేశారు. గత సంవత్సరం కూడా కోట మండలం దోరువుకట్ట ప్రాంతంలో అధికార పార్టీ నాయకులు ఈపందెలను నిర్వహించారు. ఈ పందేలను తిలకేంచేందుకు వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల నుంచి ప్రజలు తరలి వస్తుంటారు. మరి పోలీసులు ఏవిధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

## ఐడిఎస్ఎంటి ప్లాట్‌లకు వేలంపాట వాయిదా



**కావలి, జనవరి 7 ప్రభాతవార్త** : కావలి పురపాలక సంఘం పరిధిలోని బాపూజీ నగర్ ఐడిఎస్ఎంటి లౌవుట్‌లో ఖాళీగా ఉన్న ప్లాట్స్‌కు వేలంపాట వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ బుధవారం తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘం వారు ఈనెల 6న నిర్వహించవలసిన ఆన్లైన్ వేలంపాట అనివార్య కార ణాల తో 12కు వాయిదా వేయడం జరిగిందన్నారు. పట్టణ ప్రజలకు, ఆశావాహులకు, రిజిస్ట్రేషన్ కాని వారు వేలంపాటలో పాల్గొనదలచిన వారికి తెలియజేయడమైందని తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు 9న సాయంత్రం 4గంటలోగా రిజిస్ట్రేషన్ చేసుకొని 10వతేది సాయంత్రం 5గంటల్లోపు ఈఎండి చెల్లించుటకు అదేరోజు రాత్రి దాక్యుమెంట్లు అప్లికేషన్ ఫారంను సమర్పించుటకు అవకాశం కల్పించడమైందన్నారు.

## పిఎసిఎస్ మహాజనసభ సమావేశం

**కావలి, జనవరి 7 ప్రభాతవార్త** : మండలంలోని ముసునూరు గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ మహాజనసభ సమావేశాన్ని కావలి పాత శివాలయం సమీపంలోని సొసైటి కార్యాలయ భవనంలో 24న ఉదయం 11గంటలకు నిర్వహించనున్నట్లు లిక్విడేటర్ సిహెచ్.రమేష్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సహకారశాఖ అధికారి నెల్లురుజిల్లా వారి ఉత్వర్వులు ప్రకారం సంఘం వ్యాపార కార్యకలాపాలను రద్దుచేయుటకు లిక్విడేషన్ అంశంతో పాటు ఇతర అంశాలపై చర్చించేందుకు మహాజన సభ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసమావేశంలో సంఘం లిక్విడేషన్ అంశంతో పాటు లిక్విడేటర్ అనుమతితో ప్రవేశపెట్టబడే ఇతర అంశాలను కూడా చర్చించనున్నట్లు తెలిపారు. ఈ మహాజనసభ సమావేశానికి సంఘానికి చెందిన సభ్యులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని లిక్విడేటర్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

## ట్యూషన్ నిర్వహణకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు



**కావలి, జనవరి 7 ప్రభాతవార్త** :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకం స్పూర్తితో దాతల సహకారంతో పట్టణంలోని తుఫాన్‌నగర్‌లో సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో మొదలైన ఉచిత ట్యూషన్ నెలపూర్తి కావడం జరిగింది. ఈ సందర్బంగా బుధవారం ఆసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ తమ కార్యాలయంలో 70మంది విద్యార్థుల కోసం ప్రతి రోజూ ముగ్గురు ఉపాధ్యాయులచే నిర్వహిస్తున్న ఉచిత ట్యూషన్ పూర్తి అయిన సందర్బంగా నిర్వహణకు ముగ్గురు టీచర్లకు జీతాలు అందజేసిన దాతలకు దన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో వందమంది విద్యార్థులకు పైగా ఉచిత ట్యూషన్ నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఫీజులు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు మా సేవాసంస్థ కార్యాలయంలో నిర్వహిస్తున్న ట్యూషన్‌లో చేరి చదువుకోవచ్చునని తెలిపారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు



**నెల్లూరు, జనవరి 7 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అ మ్మవారి ఆలయహుండీని బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ సహాయ కమిషనర్, ఆలయ ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి మాట్లాడుతు గత సంవత్సరం అక్టోబరు 4 వతేదీ నుండి ప్రస్తుతం 2026 జనవరి 7వ తేదీ వరకు 9 రోజుల కాల పరిమితితో అమ్మవారి హుండీని నేడు లెక్కించటం జరిగిం దన్నారు. హుండీ నుండి 2671781 రూపాయలు, అన్నదానం హుండీ నుండి 110482 రూపాలయలు మొత్తంగా 2782263 రూపాయలను నగదు వచ్చిందన్నారు. ఇతర ఆలయ అధికారులు , అమ్మవారి ఆలయ పాలక మండలి సభ్యుల ఆధ్వ ర్యంలో ఈ లెక్కింపును పూర్తి పారదర్శకంగా జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో జొన్నవాడ కామాక్షి తాయి ఆలయ ఈఓ శ్రీనివాసులురెడ్డి, ఆలయ పాలక మండలి చైర్మన్ శిరీష, సిబ్బంది శ్రీనివాసబాబు, ఎం.శ్రీధర్ నాయుడు , పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో మెగా రక్తదాన శిబిరం



**బిట్రగుంట, జనవరి 7, ప్రభాతవార్త** : మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజ నీరింగ్ కళాశాలలో ఫౌండర్ పరిపాలన అధికారి అయిన రామిరెడ్డి సుబ్బా రెడ్డి జ్ఞాపకార్థం ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో సోమవారం మెగా రక్తదాన శిబిరం జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ రక్తదాన శిబిరంలో 45 యూనిట్లు రక్తమును దానం చేసినట్లు తెలిపారు. ఈరోజు జరిగిన క్యాంప్ 48 వ క్యాంపు అని, ఇప్పటివరకు కళాశాల విద్యార్థిని విద్యార్థులు 2417 యూనిట్ల రక్తమును దానం చేసినట్లు తెలిపారు. రక్తదానం ప్రాణదానం కన్నా మిన్నని ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకున్న వాళ్ళవుతారని తెలిపారు. ఈ శిబిరం కావలి ఏపీవీవీపి ఏరియా హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సహాయంతో జరిగినట్లు తెలిపారు. ఈ శిబిరంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఆర్‌విరమణారెడ్డి, అన్ని విభాగాలు అధిపతులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పాటు బీటెక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## జలదంకి కే రమేష్ పై కేసు నమోదు

**జలదంకి, జనవరి 7, ప్రభాతవార్త** : జలదంకి మండలం కమ్మవారిపాలెం కు చెందిన కే రమేష్ పై కేసు నమోదు చేసినట్లు జలదంకి ఎస్సై లతీఉనిషా తెలియజేశారు పొలం విషయమై తన బంధువు హరిబాబు ఆయన తల్లిపై రమేష్‌దాడి చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు గాయాలైన తల్లి, కుమారుడు కావలి ఏరియా వైద్య శాలలో చికిత్స పొందుతున్నారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

## టిడిపి కుటుంబాలను పరామర్శ పోలంరెడ్డి దినేష్ రెడ్డి



**కొడవలూరు, జనవరి 7, ప్రభాతవార్త** : మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జీవీఎన్ శేఖర్ రెడ్డి తండ్రి సుబ్బారెడ్డి, దామేగుంట గ్రామానికి చెందిన చలివేంద్రం మడపర్తి రాజగోపాల్ ఇటీవల అకాల మరణం చెందడంతో కుటుంబ సభ్యులను ఏపీఈఎంసీఎల్ పోలంరెడ్డిదినేష్ రెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, మృతుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు

## ఎమ్మెల్యే ని కలిసిన టిడిపి నేత కోవూరు వెంకీ



కొడవలూరు, జనవరి 7, ప్రభాతవార్త : తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని నెల్లూరు నగరం మాగుంట లేఔట్ ఉన్న ఆమె నివాసంలో కొడ వలూరు మండలం గ్రామ పంచాయతీ యువ నాయకులు కోవూరు వెంకీ మర్యాదపూర్వకంగా కలసి పూల మొక్కను అందజేశారు. కొన్ని అంశాలను తెలియపరచి అడిగి తెలుసుకున్నారు. ముందస్తు భోగి, కనుమ, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైకాపా నేత సోదరి చిత్రపటానికి నివాళులర్పించిన ప్రసన్న



**కొడవలూరు, జనవరి 7 ప్రభాతవార్త** : మండలంలోని దామేగుంట గ్రామానికి చెందిన వైకాపా మండల పార్టీ అధ్యక్షులు చిమటా శేషగిరి సోదరి గోపిశెట్టి బుజ్జమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి, వైకాపా పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి బుజ్జమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతోపాటు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరి చలపతిరావు, స్థానిక నాయకులు కొట్టే మల్లికార్జున, గళ్ళ సుబ్బారావు, చిమటా హరిత, అనికేపల్లి వెంకటరత్నం, వేల్పుల హరిబాబు, వేల్పుల నరసింహారావు, కొట్టే మురళి, చిమటా వెంకటేశ్వర్లు , సుంకర సుధీర్ , చిమటా కిషోర్ పాల్గొన్నారు

## త్వరలో నిర్మాణ పనులు ప్రారంభం



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త** : కోవూరులోని కొత్తూరు రోడ్డులో ఉన్న పాత ఆయుర్వేద వైద్యశాలను పూర్తిగా తొలగించడం జరిగిందని, త్వరలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనలతో నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీఎంఐడీసీ ఏఈ చిరంజీవి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన పాత ఆయుర్వేద భవనాన్ని ఆయుర్వేద వైద్యులు, ఉద్యోగులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన భవన నిర్మాణానికి 30 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ పరిశీలనలో రిటైర్డ్ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్, ఉద్యోగులు శివశంకర్, మల్లయ్య, తదితరులు ఉన్నారు.

## గర్భవతులు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవాలి



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త** : కోవూరు ఐసీడీఎస్ పరిధిలోని సత్రంవీధి అంగన్‌వాడీ కేంద్రం ప్రాంతంలో ప్రతి నెల మొదటి బుధవారం సీబీ ఈవెంట్‌లో భాగంగా గర్భవతులైన వారిని నమోదు చేయడం జరుగుతుందని సూపర్‌వైజర్ ఉమా తెలిపారు. ఈ మేరకు బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు బలవర్ధకమైన పౌష్టికాహారం అందజేసి సాంప్రదాయబద్ధంగా సీమంతం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గర్భవతిగా నమోదు అయినప్పటి నుంచి ప్రతి నెల వారికి ఐసీడీఎస్ ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారం కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి నెల 10వ తేదిలోగా చిన్నారుల యొక్క బరువు ఎత్తులను తూచి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది గర్భవతులకు, బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కవిత, హరిత, ఆయాలు సుచిత్ర, మగ్బుల్, ఎంఎల్‌హెచ్‌పీ నాగమణి, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు విజయమ్మ, శీనమ్మ, తదితరులు ఉన్నారు.

## గిరిజనుల సర్వేను మరింత వేగవంతం చేయాలి



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త** : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోవూరు మండలంలోని అన్ని సచివాలయ ప్రాంతాల్లో గిరిజన కుటుంబాలకు సంబంధించిన సర్వే కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయాలని జీఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో సురేష్ అన్నారు. కోవూరు మండలంలోని పలు సచివాలయాలను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. మాట్లాడుతూ ప్రతి గిరిజనుల కుటుంబానికి సంబంధించి పూర్తిస్థాయిలో నివేదికను సర్వేలో నమోదు చేయాలన్నారు. అనంతరం ఆయన సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

## క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలి



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త** : దీర్ఘకాలిక వ్యాధులతో మంచంలో ఉండే రోగులు క్రమం తప్పకుండా మందులు తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని చంద్రమౌళి నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మంచంలో ఉన్న రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించి వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## సహకార సంఘాల న్యాయమైన కోర్కెలు తీర్చాలి



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త** : సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చాలంటూ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు బుధవారం రైల్వే రోడ్డులోని ఎన్‌డీసీసీ బ్యాంక్ ఆవరణంలో సహకార సంఘాల ఉమ్మడి నెల్లూరు జిల్లా యూనియన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార బ్యాంక్ చీఫ్ మేనేజర్ లక్ష్మి మాట్లాడుతూ సహకార సంఘాల ఉద్యోగులు చేసే రిలే దీక్షకు తాము మద్దతు తెలుపుతున్నామన్నారు. వారి న్యాయమైన కోర్కెలు తీర్చాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. 2019 తర్వాతసహకార శాఖలో ఉద్యోగంలో చేరిన ప్రతి ఒక్కరిని రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా యూనియన్ అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెలు తీర్చే వరకు ఈ దీక్షలను కొనసాగిస్తామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కోవూరు బుచ్చి సహకార సంఘాల పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు సిద్దన పాలెంలో ఎమ్మెల్యే పర్యటన

**బిట్రగుంట, జనవరి 7, ప్రభాతవార్త** : శ్రీ వెంకటేశ్వర పాలెం పంచాయతీలోని సిద్ధన పాలెం గ్రామంలో 8వ తేదీన కావలిశాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పర్యటిస్తున్నట్లు తహసిల్దార్ సానా శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా రైతులకు నూతన పట్టాదార్ పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

## మాగుంట లేఔట్ అండర్ బ్రిడ్జ్ ఆధునిక హంగులు



నెల్లూరు రూరల్, జనవరి 7, ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని మాగుంట లేఔట్ అండర్ బ్రిడ్జ్ వద్ద 40.70 లక్షల రూపాయల వ్యయంతో హెచ్చీ కొత్త మోటార్లు ఏర్పాటు చేయడంతో పాటు ఫుట్పాత్ ఆధునీకరణ పనులను ఇంచార్జ్ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. మాట్లాడుతూ రాష్ట్రంలోనే అభివృద్ధి కార్యక్రమాలను చెప్పటంలో నెల్లూరు రూరల్ మొదటి స్థానంలో నిలుస్తోందని అన్నారు. రామలింగాపురం అండర్ బ్రిడ్జ్ తరహాలో మాగుంట లేఔట్ అండర్ బ్రిడ్జును కూడా ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సహాయ సహకారాలతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి 19, 21, 37, 38 డివిజన్లలో అభివృద్ధి పనుల కోసం 19 కోట్ల రూపాయల నిధులు కేటాయించామని చెప్పారు. ఇంత మంచి అభివృద్ధి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జు ఖాదర్ భాష, విష్ణు ప్రియ, 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్, 21వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు చాన్ భాష, 37వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు టి.ఎస్. శ్రీనాథ్, జనసేన నాయకులు సుందర్ రామిరెడ్డి, కాకు మురళి రెడ్డి, టీడీపీ నాయకులు కంటే సాయి బాబా, దాసరి రాజేష్, జానా శివయ్య, గోపాలయ్య, నరసారెడ్డి, కాయల మధు, దిలీప్ రెడ్డి, వడ్లమూడి రమేష్ చౌదరి, రియాజ్, శ్రీను, రమణారెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, మహేష్, బషీర్, గోవింద్, చిట్టి, కరిముల్లా, ప్రసాద్, ప్రకాష్, నవీన్, అనిల్, నిఖిల్, రాజేశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక అసత్య ఆరోపణలు

### - జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్



**ఇందుకూరుపేట జనవరి 7, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని కొత్తూరు షాదీ మంజిల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నెబోయిన చెంచు కిషోర్ యాదవ్, మండల టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ముదివర్తిపాలెం కాజ్వే నిర్మాణం పనులు కొనసాగు తున్నాయని, అలాగే ప్రజల దశాబ్దాల కల నెల్లూరు– మైపాడు రోడ్డు విస్తరణ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయని వివరించారు. వాహనదారుల సౌకర్యార్థం ఆరవ మైలు యాగర్ల జంక్షన్ వద్ద బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని తెలిపారు. గత టీడీపీ హయాంలో రైతు రుణ మాఫీ సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన వంటి ఎన్నో పనులు చేశామని నేతలు గుర్తు చేశారు. యువతకు ఉపాధి, మహిళలకు ప్రోత్సాహం, రైతులకు మద్దతు ధర కల్పించడం వల్లే ప్రజలు కూటమిని ఆదరించారని అన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే, బట్టేపాటి నరేందర్‌రెడ్డి రాజకీయ లబ్ది కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మానుకోకపోతే ప్రజలే బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువత నాయకులు కదురు చంద్రారెడ్డి, కూకటి వెంకటేశ్వరరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు మారుబోయిన జనార్ధన్‌గౌడ్, మైనార్టీ నాయకులు ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల ఐక్యత కోసమే హిందు సమ్మేళనాలు



**రాపూరు, జనవరి 7ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా హిందువల ఐక్యత కోసమే హిందూ సమ్మేళనాలను ఆర్.ఎస్.ఎస్ 100 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస సావర్కర్ నెల్లూరు విభాగ్ సద్భావన ప్రముఖ రాపూరు ఖండ కార్యవాహక శివకుమార్ తెలిపారు. బుదవారం రాపూరు మండలం లోని జోరేపల్లి గ్రామంలోని గ్రామ దేవత శ్రీ ఓసూరమ్మ తల్లి ఆలయం వద్ద హిందూ సమ్మేళనం నిర్వహించారు. పలవురు వక్తలు మాట్లాడుతూ హిందూ సమాజం అందరూ కలసి మెలిసి ఉండే విదంగా ఈ యొక్క కార్యక్రమం రూపుదిద్దుకుందన్నారు. సనాతర ధర్మాన్ని కాపాడవలసిన బాధ్యత హిందువులదే కాబట్టి దేశం కోసం ధర్మం కోసం ఈ హిందూ సమాజం పనిచేయాలని అందరూ కలసికట్టుగా దేశ అభివృద్ధిలో దోహదపడాలని వారు కోరారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయం వద్ద పెద్ద ఎత్తున భజనలు, నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు యోగి ప్రదీప్ రెడ్డి, సమరసత సేవా పౌండేషన్ ధర్మ ప్రచారం గణపతి, ముఖ్య అతిధి బాలకృష్ణా రెడ్డి, భక్త బృందం, పెద్ద ఎత్తున హిందూ బందువులు వున్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యే సహకారాలతో క్రికెట్ పోటీలు



**విడవలూరు, జనవరి 7, ప్రభాతవార్త** : మండలంలోని రామతీర్థం పంచాయతీ బసగాడి పాలెం గ్రామంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిల సహాయ సహకారంతో క్రికెట్ పోటీలను టిడిపి నాయకులు ఆవుల వాసు ఆధ్వర్యంలో విడవలూరు ఎస్సై పి. నరేష్ ప్రారంభించారు. జరిగే క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు రామతీర్థం, రామచంద్రాపురం, ఊటుకూరు పెద్దపాలెం పంచాయతీలకు సంబంధించి10 టీంలు పాల్గొనడం జరుగుతుందని గెలుపొందిన వారికి 1నుండి 10 బహుమతులకు ఒక్కొక్క టీంకు ఒకరు చొప్పున దాతలుగా ముందుకు రావడం జరిగిందని ఆవుల వాసు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువకులు ఎంతో ఉత్సాహంగా క్రికెట్ పోటీలలో పాల్గొనడం సంతోషం, గెలుపు ఓటమి సహజం , క్రీడలను స్పూర్తిదాయకంగా ఆడండి ఆరోగ్యానికి కూడా మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి, అడ్వకేట్ దాసరి ప్రసాద్, ఆవుల రవీంద్ర, మేకల పోలయ్య, గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

## రైతులకు ప్రోమో డయాలిన్ మందులు పంపిణీ



**విడవలూరు, జనవరి 7, ప్రభాతవార్త** : మండలంలోని ఊటుకూరు, పార్లపల్లి గ్రామాలలో రైతులకు పూర్వ అభ్యాసా శిక్షణ కార్యక్రమం రెండవ రోజు రైతులకు వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేశారు. వేప నూనె వాడుకోవడం వలన ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. వేరుశనగ పంటలో ఆకర్షక పంటలైన అముదం, బంతి మొక్కలు వేసుకోవడం వలన పురుగుల ఉధృత తగ్గించవచ్చని ప్రధాన శాస్త్రవేత్త సురేఖ సూచించారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతీ దేవి మాట్లాడుతూ రైతులకు వేరుశెనగ పంటలో రక్షక పంటలైన జొన్న, సజ్జ పంటలు వేసుకోవాలని వివరించారు. కోవూరు ఏడిఏ అనిత మాట్లాడుతూ రైతులకు సేంద్రియ ఎరువు అయినటువంటి ఫిసిలో మైసిస్ పశువుల ఎరువులో కలిపి దాని యొక్క ఉపయోగాలను తెలియజేశారు. పార్లపల్లి గ్రామంలో రైతులకు బ్రోమో డయాలిన్ యొక్క ఉపయోగాన్ని తెలియపరుస్తూ రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, విఏఏ ప్రవీణ్, చెంచు లక్ష్మి, శ్వేత లేఖ, చ్యాపియన్ రైతు అడపాల జనార్దన్, రైతులు పాల్గొన్నారు.

## ఆర్‌ఆర్‌ఆర్ సహకారంతో చేతి పంపులు ఏర్పాటు



**విడవలూరు, జనవరి 7, ప్రభాతవార్త** : మండలంలోని రామచంద్రపురం, రామతీర్థం పంచాయితీల పరిధిలో ఉన్న పాతూరు, కొత్తూరు, ప్రశాంతి గిరి, వెంకటనారాయణపురం, బుసగాడి పాలెం, రామతీర్థం ఎస్టీ కాలనీలలో చేతి పంపు కొళాయిలను ఆర్‌ఆర్ ఆర్ ఎడ్యుకేషన్ సంస్థ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందని స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ కొండూరు బాబు పేర్కొన్నారు. మాట్లాడుతూ తుఫాన్ సమయంలో విద్యుత్ సరఫరా లేనప్పుడు త్రాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న సమస్యలను గుర్తించి మంచి రెడ్డి సౌకర్యాలు కల్పించాలని ఆలోచనతో చేతిపంపు కుళాయిలను ఏర్పాటు చేసి ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం కాపు నరసయ్య. భాస్కర్, సీనయ్య, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ప్రజాసేవ ఫౌండర్ కొండూరు బాబు చేసే సేవలను గుర్తించి అభినందించారు.

## రీ సర్వే పరిశీలన పై అవగాహన : డిఐ నరసింహమూర్తి



**విడవలూరు, జనవరి 7, ప్రభాతవార్త** : మండలంలోని వరిణి రెవెన్యూ పరిధి గ్రామాలలో రీ సర్వే పై వీఆర్వోలు , గ్రామ సర్వేయర్లకు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వరిణి గ్రామంలో జరిగే రీ సర్వేలో రైతులకు సమాచారం తెలియపరచి భూములకు సంబంధించి వివరాలను సేకరించి ప్రక్రియలు నమోదు చేయాలని కావలి డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్ నరసింహమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిణి గ్రామ రెవెన్యూ కు సంబంధించి నాలుగు బృందాలను ఏర్పాటు చేసాం, జాగ్రత్తగారీ సర్వే పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ కె.చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ స్వర్ణలత, మండల సర్వేయర్ శ్రీలత, ఆర్ ఐ అబ్దుల్ సలాం, జూనియర్ అసిస్టెంట్ సుధీర్ బాబు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ధనుర్మాస కార్యక్రమం



**వింజమూరు, జనవరి 7, ప్రభాతవార్త** ధనుర్మాసాన్ని పురష్కరించుకుని తిరుమల నగర్‌లో వేంచేసి యున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 23వ రోజు కార్యక్రమంకు ఉభయ దాతలుగా గువ్వాడి నరసింహారావు సరస్వతి దంపతులు ఉభయకర్తలుగా కార్యక్రమాలు జరిపించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల చారి ఆధ్వర్యంలో ఉభయకర్తలు స్వామివారి పూజా సామాగ్రితో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు కార్యక్రమాలు జరిపించారు. అలాగే స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఉభయకర్తలు స్వామివారి పూజా సామాగ్రితో ముమ్మారు ప్రదక్షిణ చేశారు. ఈ సందర్భంగా తిరుమల చారి మాస ప్రత్యేకతను విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న

## లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్.వి నాగేశ్వరరావు



**బుచ్చి జనవరి 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ సరాబు వెంకట నాగేశ్వరరావును జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సన్మానించిమెమెంటోను అందించారు .2024-25 సంవత్సరంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తిరివీధి సుబ్రమణ్యం ఉన్న సమయంలో బుచ్చిరెడ్డిపాళెంలో రక్తదాన శిబిరంఏర్పాటు చేసి,58మంది చేత రక్తదానం చేయించారు.ఈవిషయం జిల్లా కలెక్టర్ లయన్స్ క్లబ్ వారిని అభినందించి వారికి పురస్కారం అందజేశారు.పలువురు లయన్స్‌క్లబ్ వారి సేవలను కొని యాడారు.

# కలెక్టర్ చేతులు మీదుగా ప్రశంసా పత్రం



**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త-వైద్యం :** మనుబోలు ఎస్ఐ శివరాకేష్ గత సంవత్సరంలో తాను రక్తదానం చేయడమే కాకుండా మనుబోలు మండలంలో ఉత్సాహంగా ఉన్న వారిని ప్రోత్సహించిముఖ్యంగా యువతకు అవగాహన కల్పించి వారందరి చేత రక్తదానం చేయించారు. ఎస్ఐ శివ రాకేష్ చేసిన కృషికి జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్లచే ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్బంగా ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

# శివరామిరెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన మన్నెమాల



**కావలి, జనవరి 7 ప్రభాతవార్త :** కావలి మండలం గౌరవరం గ్రామ పెద్దలు కున్నం శివరామిరెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఏఎంసి మాజీ ఛైర్మెన్, సీనియర్ నాయకులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి పుల్లారెడ్డినగర్‌లో ఉన్న వారి నివాసానికివెళ్ళి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలువేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆయన ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్ధించడంజరిగింది. శివరామిరెడ్డి కుమారులను, కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

# వేగూరు, ఇనమడుగు ప్రాంతాల్లో ఎస్ఈ పరిశీలన



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల వచ్చిన మొంథా తుపాన్ కారణంగా ఇబ్బందులు పడ్డ కుటుంబాలను వేగూరు, ఇనమడుగు గ్రామాల్లో ఉన్న వారిని బుధవారం ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ విజయభాస్కర్ వెళ్లి వారితో పూర్తిస్థాయిలో చర్చించారు. ప్రస్తుతం ఈ మొంథా తుపాను కారణంగా కేంద్రాల్లో ఉన్న వారిలో గిరిజనులకు ఇప్పటికీ ఆధార్ కార్డులు లేవని, వారంతా తప్పనిసరిగా ఆధార్ కార్డులు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ఈ రెండు ప్రాంతాల్లో ఎక్కడా కూడా నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏఈ జగదీష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని లేఅవుట్లలో ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గృహ నిర్మాణాలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. మాట్లాడుతూ ఉగాది నాటికి ఇచ్చిన లక్ష్యాలు నూరుశాతం పూర్తి కావాలన్నారు. ఆ దిశగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు లబ్దిదారుల్లో అవగాహన కల్పించి నిర్మాణాలు పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖ ద్వారా తలుపులు, కిటికీలు ఇతర వస్తువులు ఉన్నాయని, లబ్దిదారులతో మాట్లాడి వాటిని వారు వినియోగించుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్‌డబ్ల్యూ డిప్యూటీ ఎంపీడీవో సురేష్, గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి ఏఈ దిలీప్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

# వినియోగింలోకి వచ్చిన హ్యాండ్ బోరు



**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త** : ఇనమడుగు దళితవాడ ప్రాంతంలో నిరుపయోగంగా పడి ఉన్న హ్యాండ్ బోరును ఇనమడుగు ఎంపీటీసీ సభ్యుడు కొల్లారెడ్డి సునీల్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిరుపయోగంగా ఉన్న బోర్లను మండల నిధులతో వినియోగంలోకి తెచ్చేలా ప్రత్యేక దృష్టి సారించారు.ఈ బోర్లు వినియోగంలోకి రావడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జగన్నాటి వెంకటేశ్వర్లు, టీడీపీ నేతలు ఎస్. సీనయ్య, ఎస్. ప్రసాద్, నాగేంద్రబాబు, మదన్‌కుమార్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# ఇరువురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసిన జిల్లా ఎస్పీ

**కోవూరు, జనవరి 7 ప్రభాతవార్త :** కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సునీల్, వేణులను క్రమశిక్షణ రాహిత్య చర్యల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. కోవూరు పోలీస్‌స్టేషన్‌లో విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం, కొన్ని బాధ్యతాయుతమైన పనుల్లో నిర్లక్ష్యం చూపడంతో ఈ మేరకు వారిరువురిని సస్పెండ్ చేస్తూ ఎస్పీ ఆదేశాలిచ్చారు. దీంతో పోలీసు వర్గాల్లో సంచలనం కలిగించింది.

# గోవిందరెడ్డి పాలెంకు బస్సు సౌకర్యం కల్పిస్తాం



**ముత్తుకూరు,జనవరి 7ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం లోని గోవిందరెడ్డి పాలెం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పి స్తామని సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. బుదవారం గోవిందరెడ్డి పాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా నిర్మించిన రక్షిత తాగు నీటి ట్యాంకర్‌ను సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారం బించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను నేరవేరుస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకెల్తున్నారన్నారు. రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం దోచుకోవడం. దాచు కోవడం తప్ప చేసిన అభివృద్ధి ఎమి లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన లే అవుట్‌లు అధ్వానంగా వున్నాయని, ఇప్పుడు తమ ప్రభు త్వంలో అ లేవుట్‌ల స్వరూపం మారుస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమల సహాకరంతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. వైసిపి పాలెంలో ఇల్లు నాసిరకంగా నిర్మించి దొంగ బిల్లులు చేసుకోని తినడం తప్ప గ్రామ అభివద్ధికి పాల్పడిన దాఖాలాలు వైసిపి ప్రభుత్వ సమయంలో లేవన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షుడు నీలం మల్లిఖార్జున యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీసీనియర్ నాయకులు ఈదూరు రామ్మోహన రెడ్డి, మునుకు రవికుమార్, మాజీయంపీపీ నన్నుం దీనయ్య, సర్వేపల్లి ఐడిడిపి అధ్యక్షుడు తిరుమలశెట్టి సతీష్ నాయుడు, నాగేంద్రబాబు, విష్ణువర్ధన్ రామ్, ఆలిముత్తు, పలువురు,టిడిపి,జనసేన,బీజేపి, నాయకులు,వివిదశాఖల అధికారులు,ప్రజలు తదితరులున్నారు.

# ఛాంపియన్ ఫార్మర్ రైతులకు ఆదర్శంగా నిలబడాలి



**సైదాపురం, జనవరి 7, ప్రభాతవార్త** గ్రామాల్లో ఉన్న ఛాంపియన్ ఫార్మర్స్ రైతులకు ఆదర్శంగా నిలబడి మోడల్ రైతుగా ఉండాలని అగ్రికల్చర్ ఏ డీఏ బి.శ్రీదేవి, మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి తెలిపారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ శ్రీదేవి ఆధ్వర్యంలో ఛాంపియన్‌ఫార్మర్స్‌కు వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఛాంపియన్ ఫార్మర్స్‌కు లాభసాటి వ్యవసాయంపై శిక్షణ కల్పించి వారికి జీవన ఎరువులు పంపిణీ చేశారు. మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆధునిక వ్యవసాయం పద్దతులు పెంపొందించుకుని అధిక దిగుబడులు రైతులు సాధించేందుకు ప్రతి గ్రామంలో ఛాంపియన్ ఫార్మ ర్‌ను ఎంచుకుని శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ ఛాంపియన్ ఫార్మర్ మిగతా రైతులకు లాభసాటి వ్యవసాయంపై శిక్షణఇవ్వడంపై పాటు వారికి పెట్టుబడులు తగ్గించి అధిక దిగుబడిపెంచే మార్గాలపై దిశ నిర్దేశాలు ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రతి రైతు జీవన ఎరువులు వాడకం పెంచుకుని, రసాయ న ఎరువులు తగ్గించుకోవాలని, దీంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, ఛాంపియన్ ఫార్మర్స్ పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ఎదుట రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సామూహిక నిరాహార దీక్షలు



**కలెక్టరేట్ జనవరి 7 ప్రభాతవార్త** నెల్లూరు కలెక్టర్ కార్యాలయం వద్ద మంగళవారం రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని సామూహిక నిరాహార దీక్షను చేపట్టానట్లు రిటైర్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు జి చంద్రమోళి తెలిపారు మాట్లాడుతూ రిటైర్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే అమలు పరచాలన్నారు. రిటైర్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన లీవ్ ఎన్ క్యాష్ మెంట్ రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన గ్రాచ్యువిటీ అందించాలన్నారు. వృద్ధాప్య పెన్షన్,ఆరోగ్యశ్రీ, దరఖాస్తు చేసుకోనుటకు అవకాశం కల్పించాలన్నారు. తెల్లకార్డులు మంజూరు చేయాలని వారు కోరారు ఈపీఎస్ 95 స్కీము ద్వారా రిటైర్ అయిన ఉద్యోగులకు 9000 వరకు పెన్షన్ పెంచి అందించాలన్నారు ఈ హెచ్ ఎస్ మెడికల్ సౌకర్యం కల్పించాలన్నారు ఆర్టీసీలోని అన్ని బస్సులలో ఆర్టీసీ రిటైర్ అయిన ఉద్యోగికి అతని భార్యకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఈ సామూహిక దీక్షను చేపట్టినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జి శంకరయ్య, అధ్యక్షులు చంద్రమోళి కోశాధికారి బీము మురళి కార్యదర్శి ఎమ్మారెడ్డి పెద్ద సంఖ్యలో రిటైర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు

## పటిష్టమైన ఏర్పాట్లు : జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 7, ప్రభాతవార్త** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు.బుధవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు గురించి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పెరేడ్ (గ్రౌండ్స్) పరిసరాలను అత్యంత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పెరేడ్ గ్రౌండ్స్ భద్రతకు ప్రాధాన్యమిచ్చి పోలీస్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే శకటాలను అందంగా , విజ్ఞానదాయకంగా తయారుచేసి ప్రదర్శించాలన్నారు. అలాగే వేడుకలకు హాజరయ్యే ప్రముఖులకు అల్పాహారం, ఇతర అవసరాలను గుర్తించి అందించాలన్నారు. పోలీస్, సాయుధ దళాలు, ఎన్‌సిసి సంయుక్తంగా కృషి చేసి కవాతు ప్రదర్శనలివ్వాలని కోరారు. అదేవిధంగా విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకునే విధంగా నిర్వహించేందుకు విద్యార్థులకు తగిన తర్ఫీదునివ్వాలన్నారు. ఉద్యోగులకు అందించే మెరిట్ సర్టిఫికెట్లకు తగు ప్రతిపాదనలను నిర్ణీత సమయంలోగా పంపాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయ్ కుమార్,జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, డిఇవో ఆర్. బాలాజీ రావు, డి ఆర్ డి ఏ, డ్వామా, ఐసిడిఎస్ పీడీలు నాగరాజ కుమారి, గంగా భవాని, హేనాసుజన్, డిసిఓ గురప్ప, జిల్లా హార్టికల్చర్ అధికారి సుబ్బారెడ్డి, ఐ అండ్ పిఆర్ డిడి వేణుగోపాల్ రెడ్డి, పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్, సమగ్ర శిక్ష ఎపిసి వెంకటసుబ్బయ్య, నెల్లూరు ఆర్డీవో అనూష తదితరులు పాల్గొన్నారు

# నారాయణ విద్యాసంస్థల అభ్యునతికి అధ్యాపకుల కృషి ఎనలేనిది



**నెల్లూరు,జనవరి7 ప్రభాతవార్త- విద్య** నారాయణ విద్యాసంస్థల అభ్యునతికి అధ్యాపకులు చేసిన కృషి ఎనలేనిదని నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని స్థానిక ధనలక్ష్మీపురంలోని విద్యాసంస్థల సిబ్బందిని జీఎం వేమిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాంపస్ ఆవరనలో వేమిరెడ్డి మెక్కలను నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా తమవిద్యార్దులు ఉత్తమ ర్యాంకులు సాధించే దిశగా అధ్యాపకులు కృషి చేయాలన్నారు. సంస్థ పేరును దేశవ్యాప్తంగా మారుమోగేలా చేయ్యాలని పిలుపునిచ్చారు. భారీ కేక్‌ను కట్‌చేశారు.రెసిడెన్షియల్ క్యాంపస్ ప్రిన్సిపాల్స్ , డీన్స్, కోర్ డీన్స్, డిజిఎంలు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీలో నేవెల్‌యూనిట్ ఎన్‌సిసి ప్రారంబోత్సవం



**నెల్లూరు,జనవరి 7 ప్రభాతవార్త- విద్య** నగరంలోని స్థానిక శ్రీనివాస అగ్రహారంలోని శ్రీ నేతాజీ ఎంఎస్ఆర్ ఫైలెట్ హైస్కూల్‌లో బుధవారం 10ఎ నేవెల్‌యూనిట్ ఎన్‌సిసిని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా ఎన్‌సిసి యూనిట్ అధికారి సివి.రమణారావు, విద్యాసంస్థల అధినేత నేతాజీ సుబ్బారెడ్డి, డైరెక్టర్ డాక్టర్ సుబ్రామ్, సీనియర్ డైరెక్టర్ నరేంద్రరెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ పాఠశాలలో ఎన్‌సిసి యూనిట్‌ను ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. విద్యార్దులకు విద్యతో పాటూ దేశభక్తి, సమాజం పట్ల అవగాహన , సేవా భావాలు అవసరమన్నారు. అలాగే ప్రకృత వైపరిత్యాలు సంభవించినప్పుడు తక్షణం స్పందించే తత్వం ఎన్‌సిసితో సాధ్యమౌతుందన్నారు. విద్యార్దులు అందరూ చిన్న తనం నుండే క్రమశిక్షణతో రాణించి ఉన్నత శికరాలకు చేరుకోవాలని వారు కోరారు. ఇటీవల మైధిలి మనోహర్‌రెడ్డి ట్రస్టు, అపస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో నేతాజీఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత వేదవతి సుబ్బారెడ్డి, డైరెక్టర్ అలేఖ్యరెడ్డి, ఎన్‌సిసి కేర్ టేకర్ రమాదేవి, సిబ్బంది స్పందన, ఎఓ ఆర్. చెంచయ్య, స్పందన, నరసింహం, పద్మశ్రీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయసదస్సుకు మార్వాడీ విశ్వవిద్యాలయం ఆతిధ్యం

**నెల్లూరు,జనవరి 7 ప్రభాతవార్త- విద్య** 11,12 తేదీల్లో గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సుకు మార్వాడీ విశ్వవిద్యాలయం ఆతిధ్యం ఇవ్వనుందని యూనివర్శిటీ ట్రస్టీ ధ్రువ్ మార్వాడీ పేర్కొన్నారు. బుధవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కచ్‌సౌరాష్ట్ర ప్రాంతం కోసం తాము ఈ సదస్సుకు ఆతిద్యం ఇవ్వటం సంతోషంగా ఉందన్నారు. నూతన ఆవిష్కరణలు, ప్రరిశ్రమల భాగస్వామ్యం, నైపున్యాభివృద్దికి అధిక ప్రాధాన్యత ఇచ్చే సంస్దగా స్థానిక సంస్దలు, స్టార్టప్‌లు , ప్రభుత్వ సంస్దలు, ప్రపంచ సంస్దల మద్య పెట్టుబడి దారుల మద్య సహాయ సహకారాలు అందించే వేదికగా తాము వ్యవహరించటం గర్వకారణమని తెలిపారు. గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడటంతో పాటూ వికసిత భారత్ లక్ష్యనికి తోడ్పాటు అందించేదుకు తాము భాగస్వాములు అవ్వటం సంతోషదాయకమన్నారు. విశ్వవిద్యాలయం ప్రొవోస్ట్ ఆబి. జడేజా మాట్లాడుతు గుజరాత్ పురోగతికి , వికసిత్ భారత్2047కు తాము సహకరించటం హర్షనీ యమన్నారు. అందరూ పాల్గొని ఈ సదస్సును విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు ఆగర్తకట్టలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్



**రాపూరు,జనవరి 7ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని తూర్పు ఆగర్తకట్టలో బుదవారం రాపూరు పోలీసులు గుంటూరు రేంజ్ ఐజి త్రిపాఠి, నెల్లూరు ఎస్పీ అజిత్ వెజెండ్ల ఆదేశాల మేరకు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు రాపూరు పోలీస్‌సర్కిల్ ఇనస్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్‌లో ఆత్మకూరు సబ్ డివిజన్ పోలీసులు, స్పేషల్ పార్టీ పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొని కాలనీలోని సుమారు 100 ఇళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 11 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలోని ప్రజలతో అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈ తనిఖీల ముఖ్య ఉద్దేశం ఆపరిచితుల సంచారం, గంజాయి వంటి మాదక ద్రవ్యాల వాడకం వంటి వాటిని రూపుమాపేందుకు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు ఎటువంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా,మత్తు పదార్ధలకు దూరంగా వుండాలని,ఎవరైన కోత్తవారు అనుమానస్పదంగా వుంటే పోలీసులకుసమాచారం అందించాలన్నారు.రాపూరు,సైదాపు రం,కండలేరు డ్యాంఎస్ఐలు వెంకట రాజేష్, క్రాంతి కుమార్, రామకృష్ణ, పలువురు పోలీసు సిబ్బంది వున్నారు.

# బధిర విద్యార్థుల కోసం జిల్లా కలెక్టర్ కు ఆడియో మీటర్ అందజేత



**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 7, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా, బుచ్చిరెడ్డిపాలెం మండలంలో వినికిడి లోపం గల బధిరుల కోసం ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రత్యేక పాఠశాలకు, జిల్లా ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి వరప్రసాద్ విద్యార్థి, సూళ్లూరుపేట నివాసి, ప్రస్తుతం అమెరికాలోని ఫ్లోరిడాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న యస్వంత్ తమ స్వంత నిధులతో రూ. 82,000/ విలువగల ఆడియో మీటర్‌ను కొనుగోలు చేసి, బుధవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల కి అందించారు.ఈ ఆడియో మీటర్ ద్వారా బధిర విద్యార్థులకు ఉన్న వినికిడి లోపం శాతం ఎంత ఉందో ఖచ్చితంగా నిర్ధారించవచ్చని, అలాగే ఈ ఉపకరణం విద్యార్థుల విద్యా అభివృద్ధి వారి అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని పాఠశాల నిర్వాహకులు ఎన్. ప్రకాష్ సంతోషం వ్యక్తం చేశారు. దాత యస్వంత్ ని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అభినందించి, సమాజానికి మేలుచేసే ఇలాంటి సేవలు మరింత మందికి ప్రేరణగానిలవాలని ఆకాంక్షించారు.

# రక్త నిల్వలను పెంచేందుకు మోటివేటర్లు కృషి చేయండి

## - రెడ్ క్రాస్ సేవలు బేష్ - కలెక్టర్ హిమాన్షు శక్ల





**నెల్లూరు, జనవరి 7, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో మరింతగా రక్త నిల్వలను పెంచేందుకు మోటివేటర్లు కృషి చేయాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పిలుపునిచ్చారు. నెల్లూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. రక్తదానంతో సాటి మనిషికి ప్రాణదానం చేయవచ్చని, అత్యవసర సమయాల్లో అవసరమైన్న ఊపుల వారు ముందుకొచ్చి రక్తదానం చేయడం ద్వారా కొంత మంది ప్రాణాలను కాపాడవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు. మోటివేటర్లు, రక్తదాతలు మరింతగా రక్తదానం పట్ల యువతకు అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం చైర్మన్ వాకాటి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రక్తనిధికి రాష్ట్రస్థాయిలో విశిష్ట స్థానం ఉందని జిల్లాలో ఎటువంటి విపత్తులు ఎదురైనా మేమున్నామనే ధైర్యాన్ని కలిగించి వారికి ఆపన్న హస్తాన్ని అందిస్తున్నామని వెల్లడించారు. అనంతరం రక్తనిధి కోఆర్డినేటర్ మేనేజింగ్ కమిటీ సభ్యులు బయ్యా ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే నెల్లూరు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కి గుర్తింపు రావడం చాలా ఆనందం కలిగిస్తుందన్నారు. రక్త నిల్వల కొరత వలన ఇంకా అనేక మందికి రక్తం అవసరం ఉన్నందున యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మోటివేటర్లు రక్తదాతుల 135 మందికి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రక్తనిధి కోశాధికారి సురేష్ కుమార్ జైన్, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు డి.రవి ప్రకాష్, మేనేజింగ్ కమిటీ సభ్యులు యలమూరి రంగయ్య నాయుడు, దాసరి రాజేంద్ర ప్రసాద్, గుణపాటి ప్రసాద్‌రెడ్డి, రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ డాక్టర్ ఏవీ సుబ్రహ్మణ్యం,ఎండీ జుబేర్, మాజీ క్యాన్సర్ హాస్పిటల్ కన్వీనర్, రెడ్ క్రాస్ సెక్రటరీ పి.మస్తానయ్య, జీవితకాల సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ వింజమూరు లక్ష్యంగా పనిచేయండి : ఎమ్మెల్యే



**వింజమూరు, జనవరి 7, ప్రభాతవార్త** వింజమూరు పంచాయతీని స్వచ్ఛ వింజమూరుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వాఆ అందించిన ఆటోను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, సర్పంచ్ నల్గొండ సృజన ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీలు పరిశుభ్రత ప్రధాన లక్ష్యంగా సుమారు 3.3లక్షల వ్యయం కలిగిన ఆటోని అందించడం జరుగుతుందన్నారు. పంచాయతీ సిబ్బందితో పంచాయతీని పరిశుభ్రంగా ఉంచి వచ్చిన వ్యర్థాలను ఆటో ద్వారా సంపద కేంద్రంకు తరలించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ స్వచ్ఛవింజమూరుగా తీర్చిదిద్దాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ ఈవో కొప్పోలు రామారావు, టీడీపీ నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకర్ల చారిటబుల్ ట్రస్టు వాటర్ ప్లాంట్ ప్రారంభం





**వింజమూరు, జనవరి 7, ప్రభాతవార్త** వింజమూరులోని బీసీ కాలనీలో తాటిచెట్ల షేక్ అస్సాం సాహెబ్ ఖాజాబీ కుటుంబ సభ్యుల సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించే వాటర్ ప్లాంట్‌ను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రారంభించారు. బుధవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పధంతో ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్న ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని ప్రజలు స్వచ్ఛమైన నీటిని తాగేందుకు అవకాశం కల్పించిన అస్సాం సాహెబ్ కుటుంబ సభ్యులను అభినందించారు. వాటర్ ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఉచితంగా 500 వాటర్ క్యాన్‌లు పంపిణీ చేశారు. ప్రతి రోజు ఉచితంగా మంచినీటి సరఫరా అందిస్తామని తెలిపారు. అనంతరం క్యాన్లతో మహిళలకు మంచినీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని, ఫ్లోరిన్ భారి నుండి రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కోదూరు నాగిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, గాలి శేషయ్య, తాళ్లూరి మాధవ, ఎస్కే ఖాదర్ భాష, ఏడుకొండలు, మహిళలు తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా ఎంపీపీగా హైమావతి ప్రమాణ స్వీకారం





**వింజమూరు, జనవరి 7, ప్రభాతవార్త** వింజమూరు మండల నూతన ఎంపీపీగా వనిపెంట హైమావతి ప్రమాణ స్వీకారమహోత్సవం అట్టహాసంగానిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎంపీటీసీలతో హైమావతి తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేలుళ్ల మధ్య మంగళ వాయిద్యాలతో పుష్పజల్లుల మధ్య కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన కాకర్ల సురేష్‌కు ఎంపీటీసీ సభ్యులతో కలిసి సాదరస్వాగతం పలికారు. ముందుగా ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని కార్యాలయంలో నిర్వహించి అనంతరం కార్యాలయ ఆవరణలో వేదిక వద్దకు ఎమ్మెల్యే నూతన ఎంపీపీ, ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి ఇచ్చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యాసంస్థల అధినేత మద్దూరి గోపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ వింజమూరు మండలం అభివృద్ధిలో చాలఆ వెనుకబడి ఉందని ఈ ప్రాంతాన్ని నేతలందరూ సమన్వయంతో కలిసి పాలుపంచుకోవాలన్నారు. వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గంను మూను పాలకులు పూర్తి స్థాయిలో అభివృద్దిని చేయలేదన్నారు. ప్రస్తుతం పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. నూతన ఎంపీపీగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన వనిపెంట హైమావతిని ఎంపీపీగా కాకుండా ఉండేందుకు వైసీపీ నేతలు ఎన్నో కుట్రలు కుతంత్రాలు పన్నారన్నారు. వీటన్నింటిని అధిగమించి హైమావతి ఎంపీపీ కావడం అభినందనీయమన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో అభివృద్ధి కుంటుపడిందని నేడు హైమావతి ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులెత్తాలన్నారు. ముఖ్యంగా వింజమూరు పట్టణంలోని ప్రధాన డ్రైనేజీ ఏర్పాటు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు పాతూరు చెరువు ఆధునీకరణ తదితర పనులను చేసి వింజమూరును మోడల్ సిటీగా తీర్చిదిద్దామన్నారు. అనంతరం వనిపెంట హైమావతి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాకర్ల సురేషన ఆశీస్సులతో ఎంపీటీసీ సభ్యుల సహకారంతో తాను ఎంపీపీగా ఎన్నికవ్వడం జరిగిందని, నా ఎన్నికకు సహకరించిన కూటమి ప్రభుత్వ నేతలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, బీజేపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త కదిరి వెంకట రంగారావు, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచ్ ఎం.సుజన మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, బసిరెడ్డి సుమలత, ఎంపీటీసీ సభ్యులు పల్లా పురుషోత్తం, కాటం ప్రసన్న సాదం మౌనిక, వింజమూరు పట్టణ అధ్యక్షులు గురజాల గోపి, మాజీ ఎఫ్సీఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జిలు చేబ్రోలు వసంతరావు, సీనియర్ నాయకులు మంచాల శ్రీనివాస నాయుడు, మాజీ జడ్పీటీసీ బీజేపీ నాయకులు పులిచెర్ల వెంకట నారాయణరెడ్డి, గణపం సుదర్శన్‌రెడ్డి, పాములపాటి మాల్యాద్రి, బీజేపీ మండల అధ్యక్షులు అంబటిశ్వర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షుడు బండారు సత్యనారాయణ, తెలుగు మహిళా అధ్యక్షురాలు నూతలపాటి జయలక్ష్మీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంగపట్ల వెంగయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా మస్తాన్, టెలికాం డైరెక్టర్ తాటికొండ అనూష, సోషల్ డైరెక్టర్ కోదూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసరావు, గురజాల వాసు నాయుడు, జయంతిరెడ్డి, దామ మహేష్, సీహెచ్ బయన్న, పోలినేని చంద్రబాబునాయుడు, చాట్ల రమణారెడ్డి, పల్లా మధు, వేమూరి దొరస్వామి నాయుడు, అంకినపల్లి శివశంకర్‌రెడ్డి, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, తిరుపతి ఆచారి, విశ్రాంతి డీఎంఅండ్‌హెచ్ఓ కే.మాశిలామణి, శ్రీకుర్తి రవీంద్రబాబు, చేజర్ల మల్లిఖార్జున, దుద్దిగుండ్ల శ్రీనివాసరెడ్డి, కరకలనాగిరెడ్డి, కలివేల జ్యోతి, వి.కొండారెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షురాలు అరుణ, యారం కృష్ణయ్య, గాలి నరసప్ప నాయుడు, గాలిరామ్మోహన్ నాయుడు, ఇతర దేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు హాజరయ్యారు.

# కందలిలో వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్




**గూడూరు రూరల్, జనవరి 7, ప్రభాతవార్త** గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కొరకు నూతనంగా వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టారని గ్రామ సభలో ప్రజల పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని గూడూరు తాసిల్దార్ ప్రసాద్ సూచించారు. గూడూరు మండలం కందలి గ్రామంలో తాసిల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తూ అర్జీలు సమర్పించారు తాసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఎక్కువగా పరిష్కారం కాక ఉంటున్నాయని కలెక్టర్ నూతన కార్యక్రమాన్ని తీసుకువచ్చారని వన్ మంత్ వన్ విలేజ్ కార్యక్రమంలో నెలలో నాలుగు సార్లు గ్రామానికి అధికారులు వస్తారని సమస్యలు తొందరగా పరిష్కారం కొరకు ఈ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా మన జిల్లాలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎంపిడిఓ మధుసూదన్ రావు, ఏపీవో పెంచలయ్య, ఇరిగేషన్ ఏ.ఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.